# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :12 శనివారం22 ఫిబ్రవరి 2025

DIGITAL EDITION

## మహిళలను కోటీశ్వరులను చేస్తాం..

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలోని మహిళా సంఘాలలో ఉన్న మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మహిళలతో మాట్లాడారు. రాష్ట్రంలో మహిళలు అన్ని విధాల అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 67 లక్షల మహిళలు సంఘాలలో ఉన్నారు.. ఆ సంఘాలు ఉత్పత్తి చేసిన వస్తువులను విక్రయించేందుకు హైదరాబాద్ శిల్పారామంలో విలువైన స్థలంలో ఏర్పాట్లు చేయడం జరిగిందని చెప్పారు. త్వరలోనే మహిళా సంఘాలలో మరింత మంది సభ్యులను చేర్పించి కోటి మంది సభ్యులు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. మహిళలందరూ కోటీశ్వరులు అయ్యే విధంగా తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా మొదటగా ప్రతి జిల్లా కేంద్రంలో పెట్రోల్ బంకులను ఏర్పాటు చేసి వాటి నిర్వహణ బాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోనూ పెట్రోల్ బంకులను ఏర్పాటు చేసి వాటి నిర్వహణ బాధ్యతను మహిళా సంఘాలకు ఇస్తామన్నారు. మహిళా సంఘాలలో ఉన్న సభ్యులకు ఒక్కొక్కరికి ప్రతి ఏటా రెండు జతల చీరలను అందజేస్తామన్నారు. ఇందుకోసం 1000 కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పారు.



## తల్లికి వందనం

### - ప్రభుత్వం కీలక నిర్ణయం

ప్రజా గొంతుక డెస్క్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుపై దృష్టి సారించింది. ఇప్పటికే ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలవుతుండగా, తాజాగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాల అమలు దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. 28న బడ్జెట్ ప్రవేశపెట్టే సందర్భంలో వీటి అమలు కోసం నిధుల కేటాయింపులపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.2024లో ఏపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈసారి బడ్జెట్‌లో సంక్షేమ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.




## ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం..



ప్రజా గొంతుక డెస్క్ గ్యాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అనుసరించాల్సి వ్యూహాలపై శుక్రవారం ఉదయం గాంధీభవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జూమ్ మీటింగ్ జరిగింది.దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు సైతం హాజరయ్యారు. వీరితో పాటు ఎమ్మెల్సీ ఎన్నికల పరిధిలోని 42 అసెంబ్లీ సెగ్మెంట్ల బాధ్యులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ సేవాదళ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.50 మంది ఓటర్లకు ఒక ఇన్‌చార్జిని పెట్టండిఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారాన్నిపకడ్బందీగా నిర్వహించాలన్నారు. 50 మంది ఓటర్లకు ఒక ఇన్‌చార్జిని నియమించాలని సూచించారు.ఇక యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు గ్రామ స్థాయి నుంచి వ్యూహాలు రచించాలన్నారు. ప్రభుత్వంపై మంచి అభిప్రాయం ఉన్న వాళ్లను కూడా ఓట్లు వేయించేలా బాధ్యత తీసుకోవాలని చెప్పారు. అభివృద్ధి,సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. మొదటి, రెండో ప్రాధాన్యత ఓట్లను కూడా పరిగణలోకి తీసుకోవాలని మంత్రులు, నేతలకు సూచించారు. గాంధీభవన్‌లో కంట్రోల్ రూమ్ పెట్టి నిరంతరం పర్యవేక్షించాలని పార్టీ నేతలను ఆదేశించారు.

## కేసీఆర్, కిషన్ రెడ్డి చర్చకు వస్తారా..

ప్రజా గొంతుక డెస్క్ "పదేళ్ల పాటు సీఎంగా ఉన్న కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు? అంతకు ముందు ఎంపీగా గెలిపిస్తే, ఒక్కసారి కూడా పార్లమెంట్‌లో పాలమూరు గురించి ప్రస్తావించలేదు. తెలంగాణ సాధించిన తర్వాత కూడా ఈ జిల్లాకు న్యాయం జరగలేదు" అని ఆరోపించారు. గత ప్రభుత్వాలు పాలమూరు అభివృద్ధి గురించి పెద్ద పెద్ద మాటలు మాట్లాడాయని, కానీ నిజంగా జిల్లాకు చేసిందేమీ లేదని సీఎం విమర్శించారు. "భీమ, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, సంగంబండం, కల్వకుర్తి ప్రాజెక్టులను పదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేదు? పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయి ఉంటే, ఈ రోజు చంద్రబాబుతో వివాదం ఉండేది కాదు" అని అన్నారు."వైఎస్ఆర్, జగన్ పోతిరెడ్డిపాడు ద్వారా కృష్ణా నీళ్లు రాయలసీమకు తరలించగా, కేసీఆర్ నోరు మెదపలేదు. నా మీద వ్యక్తిగత పగతో మక్తల్-నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్టును పక్కన పెట్టేశారు" అని ఆరోపించారు. పదేళ్ల పాలనపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని ప్రకటించిన సీఎం, "కేసీఆర్, కిషన్ రెడ్డి చర్చకు వస్తారా? వారు సిద్ధమైతే నేనూ సిద్ధం. చర్చలో ఓడిపోతే ముక్కు నేలకు రాస్తా!" అని సవాల్ విసిరారు.వారు సిద్ధమైతే నేనూ సిద్ధం. చర్చలో ఓడిపోతే ముక్కు నేలకు రాస్తా!" అని సవాల్ విసిరారు. "ఏ గ్రామమైనా, ఏ వేదిక అయినా చర్చకు నేను సిద్ధం. ప్రజల కళ్ల ముందు వాస్తవాలను బయటపెడదాం" అంటూ సీఎం రేవంత్ రెడ్డి మరోసారి సవాల్ విసిరారు.






## హైదరాబాద్‌కు 2,800 ఎలక్ట్రిక్ బస్సులు

ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్‌లో డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు భారీగా రాబోతున్నాయి. పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద 2,800 ఎలక్ట్రిక్ బస్సులు ఇవ్వాలని గత సెప్టెంబర్ లో తెలంగాణ ఆర్టీసీ కేంద్రానికి దరఖాస్తు చేసిన విషయం తెలిసిందే. ఈ పథకాన్ని పర్యవేక్షిస్తున్న కేంద్ర భారీ పరిశ్రమల శాఖ తాజాగా ఆర్టీసీ కోరిన బస్సులకు సబ్సిడీ మొత్తాన్ని ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. త్వరలో ఈ బస్సుల సరఫరాకు టెండర్లు పిలవనున్నారు. జూన్ నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి సరఫరా ప్రారంభించనున్నారు. టెండర్ దక్కించుకునే సంస్థ విడతలవారీగా ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టి, గ్రాస్ కాస్ట్ కాంట్రాక్టు (జీసీసీ) విధానంలో నిర్వహిస్తుంది.




## శివరాత్రికి ముస్తాబవుతున్న వేములవాడ

ప్రజా గొంతుక డెస్క్ శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలోని ప్రధాన శివాలయాలలో ఏర్పాట్లు పూర్తవుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణ ప్రజల ఇలవేల్పు వేములవాడ రాజన్న ఆలయంలో కూడా శివరాత్రి వేడుకకు సర్వం సిద్ధం అవుతోంది.శివరాత్రి నేపథ్యంలో వేములవాడలో ఈనెల 25,26,27 తేదీలలో జాతరనిర్వహించనున్నట్టు ఆలయ అధికారులు తెలియ జేశారు. జాతర సందర్భంగా నిర్వహించనున్న పలు కార్యక్రమాలకు గుడి చెరువు వద్దనున్న మైదానంలో ఏర్పాట్లు చేస్తున్నట్టు వెల్లడించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని సొంత వాహనాలలో వచ్చే వారు తిప్పాపూర్ వద్ద వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని.. అక్కడి నుంచి ప్రధాన ఆలయం వరకు ఉచిత బస్సు సర్వీసులను నడపనున్నట్టు ప్రకటించారు. రాష్ట్రం నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది ఈ జాతరకు తరలి రానున్న నేపథ్యంలో 2 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహించనున్నారు. ఇక రాజరాజేశ్వరుని కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టుబట్టలు అందించనుంది దేవాదాయశాఖ.





# వచ్చేఅసెంబ్లీసమావేశంలో ఉద్యమకారులబిల్లుపెట్టాలి



వలిగొండ ఫిబ్రవరి 21 ప్రజా గొంతుక ప్రతినిధి.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం వచ్చే అసెంబ్లీ సమావేశంలో ఉద్యమకారుల బిల్లు పెట్టాలని టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇవ్వాలా ప్రభుత్వం నడుస్తున్నది అంటే ఉద్యమకారుల త్యాగ ఫలితమే అనే దాన్ని గుర్తించుకోవాలని ఆయన అన్నారు అనేక పోరాటాలతో త్యాగాలతో బలిదానాలతో రాష్ట్రాన్ని సాధిస్తే గత పది సంవత్సరాల కాలంలో ఉద్యమకారుల చరిత్ర ఊసే లేకుండా చేశారని కానీ ప్రస్తుత ప్రజా ప్రభుత్వమైనా ఉద్యమకారులకు గుర్తింపు ఇస్తుందని నమ్మకం ఉన్నదని ఆ నమ్మకాన్ని నిలబెట్టుకొని ఉద్యమకాలకు ఇచ్చిన హామీలను 30 వేల రూపాయల పెన్షన్ 250 గజాలు ఇంటి స్థలంతో పాటు మిగతా రాయితీలు కల్పించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశంలో పబ్బు లక్ష్మయ్య రమేష్ విజయలక్ష్మి సత్తయ్య లింగయ్య యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# సీఎంలు మారారే గాని తెలంగాణ పాలన లో ఎలాంటి మార్పు లేదు

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది) సీఎంలు మారారే గానీ తెలంగాణ పాలనలో ఎలాంటి మార్పు లేదని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్? రెడ్డి అన్నారు. రాబోయే శాసనమండలి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను మేధావులు గెలిపించి సత్తా చాటాలన్నారు. ఎన్నికల తరువాత ప్రజా సమస్యలపై ఉద్యమబాటలో పయనిస్తామన్నారు. అనేక రాష్ట్రాల్లో మోదీ నేతృత్వంలోని డబుల్? ఇంజన్? ప్రభుత్వం ఏ విధంగా అభివృద్ధిలో దూసుకుపోతుందో చూస్తున్నారని చెప్పారు. కర్ణాటక, హిమాచల్?, తెలంగాణలో అవినీతి, అక్రమ ప్రభుత్వాల చేతకాని విధానాల వల్ల కనీసం జీతాలివ్వలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన గ్యారెంటీలు, సబ్? గ్యారెంటీల మాట దేవుడెరుగు, కనీస హామీలను కూడా అమలు చేయలేని పరిస్థితుల్లో 14 నెలలుగా తెలంగాణలో కాంగ్రెస్? పాలన కొనసాగుతుందన్నారు.బీఆర్?ఎస్?, కాంగ్రెస్? ప్రభుత్వాలు తెలంగాణను అప్పులకుప్పగా మార్చాయని కేంద్రమంత్రి జి. కిషన్? రెడ్డి మండిపడ్డారు.దశ, దిశను సూచించే ఎన్నికలు..తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు రాష్ట్ర దశ దిశను సూచించే ఎన్నికలని కేంద్రమంత్రి జి.కిషన్? రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్? లో శుక్రవారం ఉదయం ఉపాధ్యాయులతో జరిగిన మీట్? అండ్? గ్రీట్? లో పాల్గొని ప్రసంగిస్తూ బీఆర్? ఎస్?, కాంగ్రెస్? విధానాలను తూలనాడారు. మేధావులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, రైతులు, రైతు కూలీలు, మహిళలు, ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్? హామీల అమలులో చతికిలపడిందని ఎద్దేవా చేశారు.నిరుద్యోగ భృతి రూ. 4వేలు, మహిళలకు రూ. 2500, ప్రతీ దళిత కుటుంబానికి రూ. 12 లక్షలు, రైతులు, రైతు కూలీలకు ఆదుకుంటామన్న హామీలన్నీ నీటిమూటలుగానే మిగిలాయన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని రేవంత్? రెడ్డి, రాహుల్? గాంధీ హామీలిచ్చి ఇప్పుడు వారిని కనీసం కలవడం కూడా లేదని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చినవి, చేసినవన్నీ మోసపూరిత హామీలేనని, ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఇంకేం లేవన్నది తేలిపోయిందని కేంద్రమంత్రి విమర్శించారు. దివాళా తీసిన ఆర్థిక పరిస్థితి ..తెలంగాణలో ఆర్థిక పరిస్థితి పూర్తిగా దివాళా తీసిందని, ఉద్యోగులకు జీతాలు, రిటైర్మెంట్? బెనిఫిట్స్?, ఐదు డీఏలపై మాట్లాడే పరిస్థితి లేదన్నారు. మిగులు బడ్జెట్? తో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్?ఎస్? అప్పుల కుప్పగా మార్చిందని అదే దిశలో మోసపూరిత హామీలతో కాంగ్రెస్? పాలన కొనసాగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.మోసపూరిత హామీలు, అహంకారపూరిత చర్యలు, అధికార దుర్వినియోగం తప్ప ఇరు ప్రభుత్వాల పాలనలో మార్పు ఏమీ లేదన్నారు. మార్పు వచ్చిందంటే కేవలం కేసీఆర్?, రేవంత్? రెడ్డి, రాహుల్? గాంధీ కుటుంబాల్లోనే వచ్చిందని విమర్శించారు. రాష్ట్రాన్ని గాడిన పెట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందారని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. ప్రజాతీర్పు బీజేపీ వైపే..ఈ శాసనమండలి ఎన్నికల్లో ప్రజల తీర్పు కాంగ్రెస్? వైఫల్యానికి వ్యతిరేకంగా రానుందని బీజేపీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని ఈ మార్పులో విద్యావంతులు, ఉపాధ్యాయులు, మేధావులు కీలక పాత్ర పోషించి మోదీ ప్రభుత్వాన్ని అక్కున చేర్చుకోవాలని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయంతో తమ పార్టీకి మరింత మద్దతు లభిస్తుందని దీంతో మరింత బలపడి ప్రభుత్వాల మెడలు వంచే ఉద్యమబాటలో పయనిస్తామని కేంద్రమంత్రి కిషన్? రెడ్డి అన్నారు.




# దండోరారాష్ట్రమహాసభలకరపత్రాలువాల్,పోస్టర్ల ను విడుదలచేసిన.... రాష్ట్ర అధికార ప్రతినిధి సగ్గీ సామ్రాట్ ప్రకాష్ మాదిగ.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల. మాదిగహక్కులదండోరాఆధ్వర్యంలోఫిబ్రవరి27,28.2025న,దండోరా,రాష్ట్రమహాసభలు,నాగార్జునసాగర్,హెూటల్ హరితవిజయ్,విహార్‌లోనిర్వహించడంజరుగుతుందనీమాదిగహక్కుల దండోరా రాష్ట్ర అధికార ప్రతినిధి సగ్గి సామ్రాట్ ప్రకాష్ మాదిగ మీడియాకు తెలియజే శారు. ఈ మహాసభకు సంబంధించినవాల్,పోస్టర్,మరియుకరపత్రాలను జోగులాంబ గద్వాల జిల్లాఅంబేద్కర్,విగ్రహంకూడలినందువిడుదలచేయడంజరిగిందనిఆయనతెలిపారు.రాష్ట్రమపాసభలోచర్చించేతమహక్కులకుసంబంధించినడిమాండ్లు.జనాభాదామాషప్రకారంమాదిగలకు 11శాతంరిజర్వేషన్‌కల్పించాలనీ,అసైన్‌భూములకుశాశ్వతపట్టాలుమంజూరుచేయానీ,హైదరాబాదులోమాదిగలఅమరవీరులస్మారకభవనాన్నిఏర్పాటుచేయాలనీ,మాదిగలకుప్రత్యేకకార్పొరేషన్ ఏర్పాటు చేయాల నీ, స్వంత స్థలంలోఇల్లు కట్టుకున్నవారికి(10)లక్షల సాయం చేయాలనీ,పై కార్యక్రమాన్ని ఉద్దేశించి కరపత్రాలు విడుదల చేయడం జరిగిందని దండోరా రాష్ట్రఅధికారప్రతినిధిసామ్రాట్ప్రకాష్,మాదిగతెలియజేశారు.ఈ,కార్యక్రమంలోజిల్లాదండోరాఇన్చార్జికాశపోగు.రవికుమార్,జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గుల. ప్రసాద్,మాదిగ,రాజకుమార్ గద్వాల తాలూకా అధ్యక్షులు జాన్ కాసిం, హనుమంతుతదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకారుని టార్గెట్ చేస్తున్న దోపిడి దొంగలు. అన్యాయమవుతున్న స్వర్ణకారులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నాణ్యమైన బంగారపు వస్తువును ఇవ్వడంలో స్వర్ణకారుణ్ణి మించిన వారు ఎవరూ లేరు బ్యాంకు లో కూడా వస్తువు నాణ్యతను అంచనా వేసేది స్వర్ణకారుడు మాత్రమే.ప్రజలకు న్యాయపరమైన నాణ్యత గల వస్తువులు తయారు చేసి ఇవ్వాలని కస్టమర్ ని ఒక బంధువుగా భావించి ఇవ్వటం జరుగుతుంది.అందుకనే కాబోలు స్వర్ణకారుని దగ్గర ఆర్డర్ సంబంధించిన నగలు ఉంటాయని ఆ విషయాన్ని ఊహించి ఆసరా చేసుకొని దొంగలు స్వర్ణకారుణ్ణి టార్గెట్ చేస్తున్నారు.చర్లలో గత సంత్సరం ఓ స్వర్ణకారుని వర్క్ షాప్ లో దొంగలు పడి దోచుకొని పోవడం జరిగింది.తరువాత ఈ మధ్యలో మరో స్వర్ణకారడి వర్క్ షాప్ లో దొంగలు పడి దోచుకొని వెళ్లడం మనమందరం చూడటం జరిగింది.పాపం స్వర్ణ కారులు చర్ల ప్రజలకు నాణ్యమైన నాణ్యత గల వస్తువులు ఇవ్వాలని తన దగ్గరకు వచ్చిన కస్టమర్ వస్తువు విషయంలో ఎలాంటి ఇబ్బంది పడకూడదు అని భావిస్తున్నాడు. కానీ పరిస్థితి దొంగల దోపిడితో స్వర్ణకారులు అన్యాయం అవుతున్నారు.మన గురించి ఆలోచించే స్వర్ణ కారులను దొంగల ముఠా నుండి కాపాడుకునే భాద్యత చర్ల ప్రజలకు ఎంతైనా ఉంది అని కొంతమంది చర్ల మండల వాసులు అనుకోవడం జరుగుతుంది.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్వర్ణకారులందరూ మనవి చేస్తున్నారు.






# సీ ఎం ఆర్ ఎఫ్ 58 వేల రూపాయలు చెక్కు అందజేత

### అందజేసిన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్:- చిరంజీవి

భువనగిరి ఫిబ్రవరి 21 ప్రజా గొంతుక.ప్రతినిధిభువనగిరి మండలంలోని ఆకుతోట బావి తండాలో కేతావత్ దశ్రు నాయక్ అనారోగ్యం కారణంగా మరణించడం వల్ల సీఎం అఫ్ ఫండ్ 58 వేల రూపాయలు మంజూరు కావడం జరిగింది. అట్టి చెక్కును ఆకుతోటబాయి తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి సతీమణి కేతవత్ దేవి కి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఉపాధ్యక్షులు పాండు నాయక్, నాయకులు మురళి నాయక్, హరి నాయక్, రాజు నాయక్, జేమ్లా నాయక్, దేవేందర్ నాయక్, భీమా నాయక్, సాయి కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# 90 రోజుల్లో డేటా ఇంజినీర్ అవ్వండి.పట్టభద్రులకు ఉచిత శిక్షణ

## రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :- నేటి డిజిటల్ యుగంలో డేటా ఇంజినీరింగ్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. డేటాను విశ్లేషించేందుకు, నిర్వహించేందుకు నైపుణ్యమున్న మానవ వనరుల కోసం పరిశ్రమలు అన్వేషిస్తున్నాయి. ఈ రంగంలోని ఉపాధి అవకాశాలను తెలంగాణ యువత అందిపుచ్చుకునేలా వారిని తీర్చి దిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మార్గనిర్దేశనంలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్), శ్రీ సత్య సాయి సేవా సంస్థ సంయుక్తాధ్వర్యంలో “డేటా ఇంజినీర్ ట్రైనింగ్ ప్రోగ్రాం’ పేరిట ఉచిత శిక్షణను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రోగ్రామింగ్ అండ్ డేటా అనాలసిస్, డేటా ఇంజినీరింగ్ టూల్స్, క్లౌడ్ టెక్నాలజీస్, డేటా విజువలైజేషన్, సాఫ్ట్ స్కిల్స్ తదితర అంశాలపై పట్టభద్రులకు 90 రోజుల పాటు శిక్షణ ఇస్తారు. ఈ కోర్సులో 25 ఏళ్ల కంటే ఎక్కువ అనుభవమున్న అధ్యాపకుల పర్యవేక్షణలో 120 గంటలు క్లాస్ రూం కోచింగ్, 360 గంటల పాటు ప్రాక్టికల్ ట్రైనింగ్ ఉంటుంది. ప్రత్యేకంగా కెరీర్ కౌన్సెలింగ్ ఇస్తారు. కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు ప్లేస్ మెంట్స్ కల్పిస్తారు. 2021 నుంచి 2024 మధ్య కాలంలో బీఎస్సీ, ఎంఎస్సీ, బీటెక్, ఎంటెక్, ఎంసీఏ ఉత్తీర్ణులైన పట్టభద్రులు ఈ కోర్సులో చేరేందుకు అర్హులు. ప్రవేశ పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఈ పరీక్షను హైదరాబాద్ లోని టాస్క్ ప్రధాన కార్యాలయంలో నిర్వహిస్తారు. ఎంపికైన అభ్యర్థులకు ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ సమీపంలోని శ్రీ సత్య సాయి సేవా సంస్థలో శిక్షణ ఇస్తారు. ఈ ప్రవేశ పరీక్షకు వచ్చే నెల ఒకటో తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు కార్యాలయం శుక్రవారం జారీ చేసిన ఓ ప్రకటనలో తెలిపింది. ఆసక్తి గల అభ్యర్థులు ఇతర వివరాలు, రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు %ష్ట్రజూం:ౕ/ఖంన్.వశ్రీఖఅస్త్రుఖఖు.స్త్రశీజ.ఱఅ%/ ను సందర్శించాలని కోరింది.

# కామారెడ్డిపట్టణంను.ఎప్పుడుపరిశుభ్రముగా ఉంచాలి.

## జిల్లా కలెక్టర్. ఆశీష్.





ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి.కరుణాకర్.కామారెడ్డి పట్టణంలో నిరంతర పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని విద్యానగర్, వార్డు నేం 12, రామారెడ్డి బై పాస్ ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటించి మున్సిపల్ అధికారులకు పలు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటింటి చెత్త సేకరణ ప్రతీరోజూ నిర్వహిస్తే వీధుల్లో గృహిణులు చెత్త వేయరని, ప్రతీరోజూ ప్రతీ ఇంటి నుండి తడి పొడి చెత్తను మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది సేకరించాలని అన్నారు. రోడ్లపై వేయకుండా చెత్త బుట్టలో వేసే విధంగా అవగాహన కల్పించాలని, ప్రచారం నిర్వహించాలని సూచించారు. మున్సిపల్ ఆధీనంలోని ఖాళీ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా ఆయా వార్డు అధికారులు, మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఇంటింటి నుండి సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలని, సేగ్రిగేషన్ చేయాలని తెలిపారు. దుకాణ సముదాయల్లోని చెత్తను ప్రతీరోజూ సేకరించాలని, రోడ్డు పై చెత్త వేసే వారికి మొదట అవగాహన కల్పించాలని, ఆ తదుపరి కూడా చెత్తను రోడ్లపై వేస్తే మున్సిపల్ యాక్ట్ ప్రకారంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న నాలీల్లోని చెత్తను తొలగించాలని తెలిపారు. దోమలు వ్యాప్తి చెందకుండా చూడాలని, నాలీల్లో చెత్త వేయకుండా ప్రజలకు తెలియపరచాలని అన్నారు. మున్సిపల్ టాక్స్ వసూలు చేయాలనీ, ఏరియర్స్ తో సహా వసూలు చేయాలనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, డిప్యూటీ ఈ ఈ వేణుగోపాల్, ఏఈఈ శంకర్, శానిటరీ ఇన్స్పెక్టర్, తదితరులు ఉన్నారు.

# రక్తదానంతో ఆదర్శంగా జమీల్ హైమద్..

## 28వ సారి రక్తదానం చేయడం అభినందనీయం..

### ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..




ప్రజాగొంతుక కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో అనీమియా వ్యాధితో బాధపడుతున్న శిల్ప (24) కి బి పాజిటివ్ రక్తం అవసరం కావాలని వారి కుటుంబ సభ్యులు సంప్రదించడంతో వారికి కావలసిన రక్తాన్ని కామారెడ్డి రక్తదాతన సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ 28 వ సారి ప్రభుత్వ వైద్యశాల లోని రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ నేటి సమాజంలో కొందరూ ప్రభుత్వ ఉపాధ్యాయులు సంఘాల ముసుగులో పాఠశాలలకు వెళ్లకుండా,రియల్ ఎస్టేట్ వ్యాపారాలు,ప్రైవేటు కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తూ సమాజంలో చెడ్డ పేరు తీసుకువస్తుంటే,జమీల్ హైమద్ మాత్రం ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉండి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడమే కాకుండా,తలసేమియా చిన్నారులకు మెగా రక్తదాన శిబిరాలను విజయవంతం చేస్తూ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకొని ఉపాధ్యాయ లోకానికే ఆదర్శంగా నిలిచాడని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు సాదిక్ అలీ,సంతోష్,టెక్నీషియన్ అమర్ లు పాల్గొనడం జరిగింది.

# సహనం, సదాచారం , సానుభూతి అలవర్చుకునే శిక్షణ ఇస్తాయి రంజాన్ ఉపవాసాలు.

### షేఖ్ అబ్దుల్ బాసిత్, జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు



భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 21 సామాజిక తెలంగాణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం) పవిత్ర శుక్రవారం ప్రత్యేక నమాజ్ సందర్భంగా కొత్తగూడెం మున్సిపాలిటీ 12 వ వార్డులోని" మస్జిద్ ఏ ఆలి " లో ప్రసంగం చేస్తూ, హృదయ ప్రక్షాళన చేసి,మంచి మానవతా విలువలు పెంచి సమాజం లో సోదర భావం పెంచడానికి ప్రతి సంవత్సరం నెల రోజులు రంజాన్ ఉపవాస దీక్ష తప్పని సరి చేయబడ్డాయని అన్నారు.సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే అని, మానవులంతా ఆదాం హవ్వాల సంతానం అని, పరస్పరం సోదరులని బోధించే ఖురాన్ అవతరించిన నెల రంజాన్ నెల .రంజాన్ ఉపవాసాలు, దైవభీతిని, ఎన్ని కష్టాలు బాధలు వచ్చిన ఓర్చుకునే సహనం గుణాన్ని, ఆకలి అంటే ఏమిటో ఆచరణాత్మకంగా తెలుసుకుని పేదవారికి సహాయం చేసే దానా గుణాన్ని అలవర్చుకునే శిక్షణ కోసం అని అన్నారు.ఉపవాసాలు పాటిస్తూ, అబద్ధాలు ఆడటం, సాటి మానవులను మోసం చేయడం, అధర్మ పనులు చేస్తే అలాంటి వారి ఉపవాసాలు అల్లాహ్ వద్ద ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు అని ప్రవక్త ముహమ్మద్ (స) తెలిపారు అని అన్నారు.ఈ నెల రోజులు సకల చెడులకు దూరంగా ఉంటూ, రాత్రులు ఖురాన్ పారాయణం చేస్తూ, ఖురాన్ బోధనలకు అనుగుణంగా జీవించాలని కోరారు.ఈ సందర్భంగా భారత దేశంలో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, శాంతి సామరస్యాలతో జీవించాలని ప్రార్ధన చేసారు.ఈ కార్యక్రమంలో మస్జిద్ అధ్యక్షుడు జైనులాబుద్దీన్ బాబా భాయ్, మస్తాన్,. జావిద్ , అఫ్జల్ , కలీం తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులిసరోత్తం రెడ్డి ని గెలిపించండి.




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాబిజెపి మండల అధ్యక్షుడు.నూప రమేష్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం శాసన మండలిలో ప్రజల గొంతుక బలంగా వినిపించడానికి బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని బిజెపి మండల అధ్యక్షులు.నూప రమేష్ అన్నారు. ఈ నెల 27 న జరగనున్న శాసన మండలి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు ను శాసన మండలికి పంపాలని బిజెపి మండల అధ్యక్షులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పులి సరొత్తం రెడ్డి బీజేపీ అభ్యర్థి గా పోటీ చేస్తున్నారని అన్నారు.శాసన మండలి లో ప్రజల గొంతుక వినిపించాలంటే వీరిని గెలిపించాలని కోరారు.ఉపాధ్యాయులు అనేక సంవత్సరాలుగా సమస్యల్లో ఉన్నారని గెలిపిస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. దేశంలో మోడీ నాయకత్వాన్ని బలపర్చి బిజెపి అభ్యర్థి ని గెలిపించాలని అన్నారు.

# పదో తరగతి పరీక్షలకు ప్రణాళిక బద్ధంగా సిద్ధం కండి



ప్రజా గొంతుకు న్యూస్ ఫిబ్రవరి 21 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం) విద్యార్థి జీవితంలో 10వ తరగతి పరీక్షలకు ఒక ప్రత్యేకత ఉంది. చదువు ప్రయాణంలో ఇదే మొదటి జంక్షన్ మరియు మైలురాయి. కావున ప్రత్యేక శ్రద్ధ అవసరం.మీ జీవితంలో మొదటిసారి పబ్లిక్ పరీక్షలను రాయబోతున్న మీకోసం కొన్ని ముఖ్య విషయాలు...వీటిని చదివి అర్థం చేసుకుని ప్రవర్తిస్తే ఇక మంచి ఫలితాలే! సందేహం లేదు.మీ పిల్లలకు ఇంకా కొన్ని రోజులు మాత్రమే ఉన్నాయి.ఇప్పటి నుండి అయినా ప్రణాళికాబద్ధంగా ప్రవర్తిస్తే ఉత్తమ ఫలితాలను సాధించవచ్చు. పరీక్షలకు ముందు (ప్రస్తుతం ): ఏ పరీక్షల కైనా మంచి ఫలితాల కోసం "త్రిపి" ఫార్ములాను పాటించండి.అది 1. ప్లానింగ్ 2.ప్రిపరేషన్ 3. ప్రెజెంటేషన్ ప్లానింగ్ లో సిలబస్ ఏంటి? ఏ పుస్తకాలు రిఫర్ చేయాలి?కరెక్ట్ రిలేటెడ్ లిటరేచర్ ఏంటి?మొదలగు రీడింగ్ మెటీరియల్ విషయాల్లో స్పష్టత కలిగి ఉండడమే ప్లానింగ్.చదవాల్సిన పుస్తకాల విషయంలో స్పష్టత అవసరం. రెండో దశ అయిన ప్రిపరేషన్ పై పూర్తి దృష్టి సారించాలి. పరీక్షలకు ప్రిపేర్ అయ్యే సమయంలో వేటి పైనా మీ దృష్టి సారించకుండా కేవలం చదివే అంశాలు, విషయాలపైనే దృష్టి సారిస్తూ ప్రిపేర్ అయ్యే సమయంలో ఆత్మవిశ్వాసంతో సాధించాలనే మనోధైర్యంతో నిజాయితీగా శ్రమించాలి."శ్రమయేవ జయతే" కదా ఇక పరీక్షలకు సిద్ధపడే సమయంలో... చక్కని ప్రశాంత వాతావరణంలోనే చదవండి.రాయబోవు పరీక్ష గురించి పూర్తి సమాచారాన్ని తెలిసి ఉండండి. పరీక్ష పత్ర నమూనా గూర్చి పూర్తి అవగాహన కలిగి ఉండండి. చదివే క్రమంలో కంటెంట్ మేర సమయ విభజన చేస్తూ చదవండి. ఒకేసారి గంటలకొద్దీ చదవకుండా బ్రేక్ ఇవ్వండి. చదివే సమయంలో ఏవేని సందేహాలు వస్తే వెంటనే నివృత్తి చేసుకోండి. సిలబస్ పై,పూర్వ ప్రశ్నాపత్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండండి.పరీక్ష రాయబోవు సమయంలో... మనసును ప్రశాంతంగా ఉంచుకుంటూ పరీక్షకు అవసరమగు సామాగ్రిని ముందే సిద్ధం చేసుకోండి. ఉదా.హాల్ టికెట్, పాడ్, పెన్నులు మొ "వి. పరీక్ష రోజు మితంగా చక్కని పోషక విలువలు ఉండే ఆహారాన్ని స్వీకరించండి. పరీక్ష హాల్లోకి వెళ్లే ముందే టాయిలెట్ కు వెళ్లి రండి. మీకు కేటాయించిన స్థలంలో ప్రశాంతంగా కూర్చోండి. పరీక్ష పత్రం ఇవ్వగానే నిదానంగా, ప్రశాంతంగా,ఆసాంతం చదవండి. పరీక్ష పత్రంలో ఏ ఏ ప్రశ్నలకు పర్ఫెక్ట్ గా జవాబులను రాయగలరో ముందే గుర్తించండి. ప్రశ్నలను,సెక్షన్లను,వాటి మార్పులను గమనిస్తూ సమయ విభజన చేసుకోండి.ఇక రాయడం ప్రారంభించండి. చక్కగా జవాబులు రాయగలం అనుకునే ప్రశ్నలను మొదటగా జవాబులను రాయండి. ఫస్ట్ ఇంప్రెషన్ ఇస్ ద బెస్ట్ ఇంప్రెషన్ కాబట్టి చక్కని దస్తూరి రాతతో సమయపాలనతో జవాబులను వ్రాయండి. ప్రశ్నలకు క్లియర్ కట్టుగా జవాబులను రాయండి.సోది రాయవద్దు. టెన్షన్ ల అనిపిస్తే ఒకసారి, కళ్ళను మూసుకుని,పూర్తి ఊపిరిని పీల్చుకొని గాలిని వదలండి.మంచి నీరును త్రాగండి.రిలాక్స్ అవ్వండి. పరీక్షకు సంబంధం లేని ఏ రకమైన సామాగ్రిని వెంట తీసుకు వెళ్ళకండి.ఈసారి మీకు 12/24 పేజీల జవాబు బుక్ లెట్ ను ఇవ్వబడుతుంది. దానిలోనే చక్కని రాతతో నిర్మలంగా రాయండి.అన్ని ప్రశ్నలకు జవాబులను రాయండి.క్రమంగా సెక్షన్లు వారీగా రాయండి.చివరగా రాసిన జవాబులను వాటి ప్రశ్నల సంఖ్యను ఒకసారి చెక్ చేసుకోండి.బుక్లెట్ కు అనుసంధానంగా బిట్ పేపరు, గ్రాఫ్,మ్యాప్ లను దానికి జత చేయండి.సరి చూడండి.అన్ని ఒకసారి చూసుకున్న తర్వాతనే జవాబు బుక్ లెట్ ను ఇన్విజిలేటర్ కు ఇవ్వండి.పరీక్ష సాంతం పూర్తయిన తర్వాత బయటకు వచ్చిన అనంతరం ఒకసారి గట్టిగా ఊపిరి పీల్చుకుని,రాసిన ప్రశ్నలు మరియు జవాబులను గూర్చి ఒకసారి ఆలోచిస్తే ప్రశాంతత లభిస్తుంది.తదుపరి పరీక్షకు రెట్టింపు ఉత్సాహంతో సిద్ధం కండి ఈ విధంగా ప్రణాళికా బద్ధంగా,పూర్తి ఆత్మవిశ్వాసంతో మీరు పరీక్షలకు సిద్ధపడాలి.ఎవరో సహాయం చేస్తారు? ఏదో ఒకటి రాయవచ్చులే!అనుకోవడం అజ్ఞానమే అవుతుంది. స్వయంగా ప్లాన్ ప్రకారం పూర్తిస్థాయిలో ప్రిపేర్ అవుతూపోతే ఏ పరీక్షలనైనా అతి సులభంగా ఎదుర్కోవచ్చు. ఎవరి జీవితాలకు,భవిష్యత్తుకు వారే జవాబుదారులనే సత్యాన్ని గమనిస్తూ,ప్రణాళిక బద్ధంగా సిద్ధపడుతూ, ఉత్తమ ఫలితాలు సాధించి మీ తల్లితండ్రులను,మీ గురువులను, పెద్దలను సంతోషపరిచే బాధ్యత మీదే కనుక ఇక పరీక్షల సిద్ధపాటును విజ్ఞతతో ప్రారంభించండి.ఆల్ ది బెస్ట్ డా " యం.ప్రభుదయాల్ మాజీ సెనెట్ మెంబర్, కాకతీయ యూనివర్సిటీ, మండల విద్యాశాఖాధికారి, కొత్తగూ

# రమణమూర్తి నియామకంతో జిల్లాలో మాల మహానాడు బలోపేతం అవుతుంది




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా తోట మల్ల రమణ మూర్తి ని నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మాల మహానాడు మండల అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని మాలమహానాడు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రమణమూర్తి నియామకంతో జిల్లాలో మాల మహానాడు బలోపేతం అవుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు తడికల లాలయ్య, భద్రాచలం నియోజకవర్గ నాయకులు తోటమల్ల విజయరావు, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ బోళ్ల వినోద్, నాయకులు కుప్పా నిరంజన్, దొడ్డ వెంకటేశ్వర్లు, చింతల నాగేంద్ర, మంచాల చంటి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల వెంకటేశ్వరస్వామివారినీ దర్శించుకున్న మాజీ ఎంఎల్ఏ సుధీర్ రెడ్డి, మాజీ మేయర్అమర్ సింగ్

**ప్రజా గొంతుక/ 21ఫిబ్రవరి 2025.**

మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ సీనియర్ మలిపెద్ది సుధీర్ రెడ్డి ఈరోజు ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఇంకా శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న వారిలో పీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్ , మాజీ కార్పొరేటర్ భీంరెడ్డి నవీన్ రెడ్డి గారితో కలిసి శుక్రవారం ఆయన శ్రీవారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించేలా చూడాలని వారు ఆ దేవదేవుడిని ప్రార్థించారు.



# ఆశ్రమ పాఠశాలను సందర్శించి న ఐటిడిఏప్రాజెక్టుఅధికారిబి.రాహుల్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు ఇంగ్లీష్ గణితంలో కనీస సామర్థ్యాలలో నైపుణ్యాలు పెంపొందింప చేసి వారి విద్యను బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్స్ వేదిక్ మాథ్స్ ను ప్రవేశపెట్టడం జరిగిందని,దానిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు అర్థమయ్యేలా ఆచరణలో పెట్టాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. దుమ్ముగూడెం మండలం లోని రామచంద్రుని పేట రేగుబల్లి-2, ఏ జి హెచ్ ఎస్ ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించి, ఉద్దీపకం వర్క్ బుక్స్ వేదిక్ మాథ్స్ సంబంధించిన పాఠ్యాంశాలను విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నది, పిల్లలను అడిగి వారి చేత బోర్డుపై రాయించి ఒక్కొక్క విద్యార్థిని లేపి వర్క్ బుక్ లోని సారాంశాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న గిరిజన పిల్లలు ఇంగ్లీష్ గణితం చదవడం రాయడంలో వెనుకబడి పోతున్నందున గణితంలో గణిత ప్రాథమిక స్థాయి సంఖ్యల నుండి కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగా హారాలు వాటికి సంబంధించిన కృత్యాలు మరియు చిత్రాలతో విద్యార్థి పాఠశాలల్లో ఆనందంగా ఆహ్లాదంగా నేర్చుకొనుటకు అనుకూలంగా రూపొందించామని, ఇంగ్లీష్ మీడియంలో రూపొందించిన ఉద్దీపకములు విద్యార్థులు సొంతంగా తామంతట తామే వీటిలోని కృత్యాలు బొమ్మల ఆధారంగా చదువుకొని దానిలోని కృత్యాలను చేసే విధంగా రూపొందించడం జరిగిందని, విద్యార్థినీ విద్యార్థులు పాఠశాలల్లో నేర్చుకున్నదే గాక తదుపరి ఇంటి వద్ద ప్రాక్టీస్ చేసుకోవడానికి అనుగుణంగా ఈ వర్క్ బుక్ ను తయారు చేయడం జరిగిందని,అన్నారు.

# సమయానికి తెరువని అంగన్వాడి సెంటర్లు

ప్రజా గొంతుక న్యూస్ నర్మెట//. జనగామ జిల్లా




నర్మెట మండలం కేంద్రంలో అంగన్వాడి ఆలస్యంగా తెరవడంపై స్థానిక తల్లిదండ్రులు అగ్రహ వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే నర్మెట అంగన్వాడి కేంద్రం 1 సమయం 10 గంటలు కూడా ప్రజ్ఞాపురం రజిత అంగన్వాడి టీచర్ తెరవకపోవడంపై, కనీసం ఆయాలు కూడా లేకపోవడంపై స్థానిక తల్లిదండ్రులు అగ్రహ వ్యక్తం చేశారు. ఒకవైపు వీధి కుక్కలతో మరోవైపు కోతులతో భయపడుతున్న తరుణంలో ఇలాంటి సమాచారం లేకుండా అంగన్వాడి సెంటర్లు నిర్వాహకంపై స్థానిక తల్లిదండ్రులు అగ్రహ వ్యక్తం చేశారు. దీనిపై సిడిపి రమాదేవిని ఎంక్వయిరీ చేసి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

# మంచినీటి సమస్య ఉందా ఈ నెంబర్ కు ఫోన్ చేయండి.. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 21 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం)




త్రాగునీరు రాకపోయినా, పైప్ లీకేజీ ఉన్న ఫోన్ చేయడం ద్వారా సమస్యను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న వేసవిలో త్రాగునీటి సమస్యల పరిష్కారానికి అయినా మంచినీటి సమస్య తలెత్తి అధికారులు నిర్లక్ష్యం వహించినా , అధికారులకు తెలియక నీళ్లు రాకపోయినా ప్రజలు ఇబ్బంది పడవద్దని ఐ డి ఓ సి కార్యాలయంలో ప్రత్యేకంగా 08744241950 ద్వారా ఫిర్యాదులు స్వీకరించి తక్షణమే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఫోన్ కాల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్ ను ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో టోల్ ఫ్రీ 18005994007 నెంబర్ కు కూడా ఫిర్యాదు చేయొచ్చని ఆయన తెలిపారు. ఏదైనా గ్రామంలో తాగునీటి సమస్య ఏర్పడితే స్థానిక అధికారుల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేయవచ్చు అని అన్నారు. మీ ఫిర్యాదు రాష్ట్ర కార్యాలయంలో రికార్డ్ అవుతుందని తర్వాత అక్కడి అధికారులు ఆ సమస్యను సంబంధిత జిల్లా గ్రామీణ నీటి సరఫరా అధికారికి తెలుపుతారు. ఆ అధికారి సంబంధిత అధికారిని క్షేత్రస్థాయికి పంపి సమస్య పరిష్కారానికి కృషిచేస్తారు అని అన్నారు. సమస్య పరిష్కారమైన తర్వాత ఆ విషయాన్ని జిల్లా అధికారి తిరిగి రాష్ట్ర కార్యాలయానికి తెలుపుతారు.టోల్ ఫ్రీ నంబర్ కార్యాలయం అధికారులు ఫిర్యాదుదారునికి ఫోన్ చేసి సమస్య పరిష్కారమైందా లేదా? అని ధ్రువీకరించుకుంటారు అని కలెక్టర్ తెలిపారు.

# రోడ్డు పనులు పూర్తిపై ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు.

బీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 21:




మొదటి విడుతలో రోడ్డు పనులు పూర్తి కావడంపై తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిలకు ప్రత్యే కృతజ్ఞతలు తెలుపుతున్నామని బీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరు వీరేశం అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ ఈ రోడ్డు బీటీ రోడ్డు శిథిలావస్థకు చేరి గుంతలతో కొన్నేళ్లుగా అవస్థలు ఎదురుకున్న ప్రజలు, ప్రయాణికులు మొదటివిడుత రోడ్డు పూర్తి కావడంతో అవస్థలకు స్వస్తి పలికారన్నారు. గత బీఆర్ఎస్ హాయంలో తెలంగాణ తొలిసీఎం కేసీఆర్ హాయంలో నిధులు మంజూరు కావడంతో శివ్వంపేట మండలం ఉసిరికపల్లి, భీమ్లతండా, శంకర్అండా, పాంబండ, పోతులబొగుడ గ్రామాల ప్రజలకు అప్పటి ఎమ్మెల్యే మదన్ రెడ్డి, అప్పటి రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి చేతులమీదుగా పనులకు శంఖుస్థాపన చేసిన విషయం విధితమే. మొదటి విడుతలో రోడ్డు పనులు ప్రారంభమై నత్తనడకన సాగడంతో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి పై అధికారులను ఎప్పటికప్పుడు రోడ్డు పనులపై ఆరాతీసి పనులను వేగవంతం అయ్యేలా కృషి చేసినందుకు పరిసర గ్రామాల ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ హాయంలోనే మండలంలోని తౌర్యతండాకు బీటీరోడ్డు నిర్మాణ పనులకు రూ. కోటి54లక్షలు మంజూరు కాగా పనులు జరుగుతున్నాయని వారు తెలిపారు. రెండవ విడుతలో చండి గ్రామం నుంచి గోమారం మీదుగా అనంతారం చౌరస్తా వరకు రోడ్డు పనులు పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉసిరికపల్లి మాజీ సర్పంచ్ మర్రి గోపాల్ రెడ్డి గారు మాజీ వార్డు సభ్యులు పోతరాజు లింగం గారు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు

రూ. 1.95 కోట్లతో నాలాకు రిటర్నింగ్ వాల్ ఏర్పాటు రూ. 1.55 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం
కాలనీల వాసులకు ప్రొసీడింగ్స్ అందచేసిన మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి,పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్ నియోజకవర్గం21 ఫిబ్రవరి 2025.(ప్రజా గొంతుకప్రతినిధి)ఉప్పల్ డివిజన్ కు మరో సారి భారీగా నిధులను రాబట్టినట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.జీహెచ్ఎంసీ లోనే ఉప్పల్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు.ఉప్పల్ డివిజన్ లోని శేషసాయి నగర్, మల్లికార్జున నగర్ కాలనీల గుండా నల్ల చెరువుకు వెళ్లె నాలాకు రిటర్నింగ్ వాల్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో ఇక్కడి కాలనీలకు నాలా రిటర్నింగ్ వాల్ నిర్మాణం కోసం రూ. 1.95 కోట్ల నిధులను మంజూరు చేయించి శుక్రవారం రెండు కాలనీల అసోసియేషన్ ప్రతినిధులకు నిధుల మంజూరు పత్రాలను రజితాపరమేశ్వర్ రెడ్డి అంద చేశారు.డివిజన్ లోని శేషసాయి నగర్ ,మల్లికార్జున్ నగర్ కాలనీలలో సీసీ రోడ్లలకు రూ. 1.55 కోట్ల నిధులు మంజూరు చేయించి ఈ పత్రాలను రజితాపరమేశ్వర్ రెడ్డి మల్లికార్జున్ నగర్ ,శేషసాయి నగర్ కాలనీవాసులకు అంద చేశారు.కార్యక్రమంలో నర్సయ్య గారు ,సత్తి రెడ్డి గారు ,శ్రీనివాస్ రెడ్డి గారు ,బీమా నాయక్ గారు ,అంబటీ ప్రభాకర్ ,సురేష్ ,ఆనంద్ ప్రభు సల్ల ప్రభాకర్ రెడ్డి ,గాలయ్య ,ఓబుల్ రెడ్డి ,గోపి నాయక్ ,నాగేశ్వర్ రావు ,దీపక్ ,శ్రీనివాస్ ,విజయ్ పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట (ఫిబ్రవరి 21)



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో శనివారం రోజున ఉదయం 10:00 గంటలకు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్వీకేకే ఫంక్షన్ హాల్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుంది కావున ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరు కానున్నారు కావున కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, వివిధ గ్రామాల గ్రామశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు,యూత్ నాయకులు,వివిధ సంఘాల అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనగలరని మండల అధ్యక్షులు బుచ్చిరెడ్డి తెలిపారు.

# మంత్రి కోమటి రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

బిఆర్ఎస్ జిల్లా నాయకులు అరికిళ్ళ ప్రసాద్ ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట (ఫిబ్రవరి 21)




హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మైలారం గ్రామ మాజీ సర్పంచ్ అరికెళ్ల ప్రసాద్ కాంగ్రెస్ మంత్రి కోమటిరెడ్డి కేవలం కావాలని గండ్ర వెంకటరమణారెడ్డి పై తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ వెంకటరమణారెడ్డి పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాడని బిఆర్ఎస్ పార్టీకి గండ్ర వెంకట రమణారెడ్డి కి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక భూపాలపల్లి లో నిన్న జరిగిన రాజలింగమూర్తి హత్య విషయంలో రాజకీయం చేసి కేవలం కావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడిగడ్డ మ్యారేజ్ విషయంలో ఉన్న కోర్టు కేసులో భాగంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పై అనవసరమైన ఆరోపణలు చేయడం సరికాదని తీవ్రంగా ఖండిస్తున్నామని ఇలాంటి హత్య రాజకీయాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో గాని మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరణారెడ్డి గానీ ఇప్పటివరకు చేయలేదని హత్యా రాజకీయాలు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కొత్తేమి కాదని ఇరువర్గాల మధ్యల భూ వివాదంలో అతని హత్య జరిగిందని దానిని బిఆర్ఎస్ నాయకులకు రుద్దడం సిగ్గుచేటని ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు పద్ధతి మార్చుకొని ప్రజా పాలన చేయాలని హత్య రాజకీయాలు మీరు చేస్తారు మీరు చేస్తారు వెంకటరమణారెడ్డి ప్రజలకు సేవ చేసే నాయకుడు అని కొనియాడారు వారి వెంట మాజీ ఎంపిటిసి గడిపే విజయ్ బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, యూత్ మండలాధ్యక్షుడు మోహన్, కరణ్ బాబు,మస్కే భాస్కర్, బిఆర్ఎస్వి జిల్లా నాయకులు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన గ్రామస్తుల కల, ఫలించిన అశోక్ సాదుల కృషి.

**శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 21:**




మెదక్ జిల్లా.శివ్వంపేట మండలంలోని ఉసిరికపల్లి, భీమ్లాతాండ, శంకర్ తాండ, పాంబండ, పోతులబోగూడ గ్రామాల మీదుగా రోడ్డు రావాలని మా గ్రామస్తుల కల, నేడు ఆ కల నిజమైన వేళ అని, అందుకు కారణం మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు అని భారతీయ జనతా పార్టీ యువ నాయకులు అశోక్ సాదుల గారు తెలియజేశారు. గతంలో ఈ రోడ్డు బాగలేక ప్రమాదాలు జరిగి చాలామంది చనిపోయారని పోతులబోగూడ నుండి నవాబుపేట వరకు రోడ్డు కావాలని అశోక్ సాదుల గారు చాలా సంవత్సరాల నుండి ఉద్యమాలు, పోరాటాలు మరియు భిక్షాటన చేయడం జరిగిందని అలాగే రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు గారిని, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి గార్లకు కలిసి ఈ రోడ్డు గురించి విన్నవించుకోవడం జరిగిందని, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి గారితో చాలాసార్లు విన్నవించుకున్న పట్టించుకోకపోవడంతో ఫోన్లో మాట్లాడుతూ మాకు రోడ్డు కావాలని అడిగినందుకు నాపై కేసులు పెట్టించడం జరిగిందని అన్నారు. గతంలో కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి గారిని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ గార్లను కలిసి అశోక్ సాదుల గారు ప్రజా సంగ్రామ యాత్రకు గ్రామ ప్రజలను భారీ ఎత్తున తీసుకెళ్లి రోడ్డు సమస్య గురించి వివరించి వినతి పత్రాలను అందజేయడం జరిగింది. వారు వెంటనే స్పందించి ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనలో భాగంగా సిఆర్ఎఫ్ సెంట్రల్ రోడ్ ఫండ్స్ లో నుండి ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేయించడం జరిగిందని, నిధులు మంజూరైన కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్ దొరకడం లేదని కాలయాపన చేయడం జరిగింది. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో రోడ్డు పనులు మొదలైన నత్త నడకన సాగుతున్నాయని మెదక్ ఎంపీ రఘునందన్ రావు గారిని అశోక్ కలిసి నిధులు మంజూరైన కూడ పనులు నత్తనడకన సాగుతున్నాయని ఎంపీకి వివరించగా అధికారులతో ఆఫీసర్లతో మాట్లాడి రోడ్డు పనులు వేగవంతం చేపించి పూర్తి చేపించడం జరిగిందని అన్నారు. ఆయన ఇన్నాళ్లు చేసిన కృషికి ఫలితం దక్కిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. గ్రామస్తుల తరఫున దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు గారికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అలాగే చండీ, భోజ్యా తాండ, రెడ్యా తాండ, గోమారం, లచ్చిరెడ్డిగూడెం, నవాబ్ పేట్ గ్రామాల మీదుగా రోడ్డు పనులు త్వరగా మొదలుపెట్టి పూర్తి చేయాలని తెలియజేశారు. అది పూర్తయిన వెంటనే గోమారంలో మన ప్రధాని నరేంద్ర మోడీ గారికి పెద్ద ఎత్తున పాలాభిషేకం చేస్తామని అన్నారు.

# నాపై దాడి చేసిన నిందితులకు శిక్ష పడేలా చూడాలి...

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి... తోట పవన్ వినతి
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



హత్ సే హత్ జోడో యాత్రలో భాగంగా నాటి టీపీసీసీ అధ్యక్షులు, నేటి సీఎం రేవంత్ రెడ్డి కార్నర్ మీటింగ్ సమయంలో నాపై దాడికి పాల్పడిన, దాడికి పురి గొల్పిన నిందితులకు శిక్ష పడేలా చూడాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని తోట పవన్ విజ్ఞప్తి చేశారు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నాయిని రాజేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు..ఈ సందర్భంగా తోట పవన్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం నాటి ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ కుటుంబ సభ్యులు,కార్పొరేటర్ల ఆగడాలను అడుగడుగున నిలదీశానని అనుచరులతో హత్య యత్నం చేశారని తెలిపారు.ఆ సమయములో పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని విచారణ చేసి చార్జిషీట్ కోర్టులో వేశారు.కానీ అందులో దాడికి పురి గొల్పిన నిజమైన నిందితుల పేర్లను నాటి ప్రభుత్వం లేకుండా చేసిందని ఎమ్మెల్యే దృష్టి కి తీసుకొని పోయారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే. న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.



## నికా వేడుకల్లో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు..

ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల శ్రీనివాసరావు.
తేదీ 21,2. 2025 పినపాక మండలం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఈ బయ్యారం గ్రామానికి చెందిన షేక్ వల్లియా సాహెబ్ శ్రీమతి సజిమా బేగం దంపతుల కుమారుడు వీర షరీఫ్ రేష్మల నికా వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేసి నూతన దంపతులను శుభాకాంక్షలు తెలియజేసిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు.ఈ యొక్క కార్యక్రమంలో పినపాక మండల కాంగ్రెస్ పార్టీ గొడిశాల రామనాథం గారు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కీసర గుట్ట బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రికి ఆహ్వానం

ప్రజా గొంతుక 21 ఫిబ్రవరి 2025



శివరాత్రి సందర్భంగా కీసర గుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిని శుక్రవారం నాడు ఆయన నివాసంలో కలిసి ఆహ్వానించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో కీసర గుట్ట చైర్మన్ తాటకం నారాయణ శర్మ, టెంపుల్ డైరెక్టర్లు ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

ప్రజా గొంతుక ప్రతినిధి /భూపాలపల్లి (ఫిబ్రవరి 21)



భూపలపల్లి జిల్లా మంజూరునగర్ మైసమ్మ దేవాలయం వద్ద శుక్రవారం ఉదయం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదం జరగడంతో అటుగా భూపాలపల్లికి వెళ్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రమాదాన్ని గమనించి తన వాహనం నుండి దిగి గాయపడ్డ వ్యక్తి గురించి ఆరా తీసి 108 అంబులెన్స్ కు ఫోన్ చేసి, క్షతగాత్రుడికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని డాక్టర్ కు సూచించారు ఆపదలో ఎమ్మెల్యే చూపిన చొరవకు అక్కడున్న స్థానికులు అభినందనలు తెలిపారు ఎమ్మెల్యే వెంట టీపీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ ఉన్నారు.

## చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందాలి

ప్రజా గొంతుక ఎలిగేడు ఎలిగేడు /జూలపల్లి



జూలపల్లి మండలంలో చీమల పేట గ్రామంలోని డి 86 కెనాల్ అనుసందామైన 10 ఎల్ , వన్ఎల్ ఉప కాలువల ద్వారా ఎస్సారెస్పీ నీటి సరఫరా సక్రమంగా అందకపోవడం వల్ల రైతులు ఎమ్మెల్యే విజయ రమణారావు దృష్టికి తీసుకపోగా ఎమ్మెల్యే తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో వన్ ఎల్ ఉప కాల్వను సందర్శించి కాల్వల పరిస్థితి లు ఉప కాల్వల ద్వారా చీమల పేట నుండి ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామాల రైతులకు సాగునీరు సరఫరా అయ్యేలా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎలిగేడు మండల అధ్యక్షుడు సామా రాజేశ్వర్ రెడ్డి సంతోష్ రావు మాజీ సర్పంచ్ భూసారపు పరుశురాములు బుచ్చయ్య అశోక్ చీమల పేట దూళికట్ట రైతులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంఘం ఎన్నికలలో సీఐటీయూ జయకేతనం.

సుగుణ పూడ్స్ కంపెనీలో ఎగిరిన ఎర్రజెండా. రెండోసారి యూనియన్ ఎన్నికలలో భారీ విజయం.
బీఎంఎస్ పై 21 ఓట్ల మెజారిటీతో భారీ గెలుపు. సంబరాలు చేసుకున్న
సీఐటీయూ నాయకులు, కార్మికులు. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 21:



మెదక్ జిల్లా.శివ్వంపేట మండలంలోని శభాష్ పల్లి శివారులోని సుగుణ పూడ్స్ కంపెనీలో శుక్రవారం జరిగిన కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలలో సీఐటీయూ మరోసారి జయకేతనం ఎగుర వేసింది. కార్మికుల పక్షన నిలబకి పోరాగిన ఎర్రజెంగా రెండోసారి సుగుణ కంపేనీలో ఎర్రజెండా రెపరేపలాడింది. కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలలో మొత్తం 58 ఓట్లకు గాను 57 ఓట్లు పోలవగా అందులో సీఐటీయూ తరుపున పోటి చేసిన జే. మల్లిఖార్జున్ కు 39 ఓట్లు రాగా బీఎంఎస్ తరుపున పోటీ చేసిన మల్లేష్ కు 18 ఓట్లు రావడంతో 21 ఓట్ల భారీ మెజారిటీతో సీఐటీయూ విజయకేతనం ఎగురవేసింది. రెండోసారి యూనియన్ ఎన్నికలలో సీఐటీయూ తరుపున జే. మల్లిఖార్జున్ ఎన్నిక కావడంతో కార్మిక లోకం అనందానికి అవధులు లేకుండా పోయింది.ఎన్నికలలో గెలుపొందిన వెంటనే సుగుణ కంపెనీ ముందు కార్మికులు భారీ పటాకులు కాల్చుతూ ఎన్నికలలో గెలుపొందిన ముఖార్జున్ ను పూలవర్షంతో ముంచేత్తారు.సీఐటీయూ జిందాబాద్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేస్తూ కంపెనీ కార్మికులు సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఎన్నికలలో ఎన్నికైన సందర్బంగా జే. మల్లిఖార్జున్ మాట్లాడుతూ మెరుగైన వేతన ఒప్పందం, కార్మికులను పర్మినెంట్ చేయుటకు పరిశ్రమ యాజమాన్యంతో చర్చలు,కార్మికుల కోసం నిరంతరం పోరాటం చేయడం వల్లనే నేడు సుగుణ కంపెనీలో జరిగిన ఎన్నికలలో కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలలో సీఐటీయూకు భారీ విజయాన్ని అందించడం తనకేంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. భవిష్యత్ లో కూడ సుగుణ కంపెనీ కార్మికులకు సీఐటీయూ మరింత అండగా నిలబడి పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.యూనియన్ లకు అతీతంగా, కార్మిక సంఘాలతో కలిసి ప్రతి కార్మికుని తరుపున పోరాడుతూ, కార్మికులందరికి మేలు జరిగే విదంగా ప్రతి నిత్యం కృషి చేస్తామని ఆయన అన్నారు. సీఐటీయూ తరుపున గుర్తింపు ఎన్నికలలో తనను గెలిపించడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని, సీఐటీయూ గెలుపు కంపెనీ కార్మికులకే అంకితమని, గుర్తింపు ఎన్నికలలో తన గెలుపునకు కృషి చేసిన కార్మికులకు, కార్మిక సంఘాల నాయకులకు పేరు, పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో సుగుణ పూడ్స్ కంపెనీ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు ఏ. మల్లేశం, ప్రధానకార్యదర్శి యాదగిరి, కోశాధికారి వై. కుమార్, ఇంద్రేష్, శేఖర్, కల్లూరి రాజు, సాయిలు, షబ్బీర్, బిక్షపతి,భాస్కర్,మహేందర్ రెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## రమణ మూర్తి ని నియమించడంతో మాల మహానాడు జిల్లాలో బలమైన శక్తిగా మారుతుంది

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
తోటమల్ల నియామకం పట్ల హర్షం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం జాతీయ మాల మహానాడు అధ్యక్షులుగా తోటమల్ల రమణ మూర్తి ని నియమించడంతో మాల మహానాడు జిల్లాలో బలమైన శక్తిగా మారనున్నదని మాల మహానాడు మండల అధ్యక్షులు తోటమల్ల గోపాలరావుఅన్నారు.జాతీయ మాల మహానాడు జిల్లా నూతన అధ్యక్షులుగా తోటమల్ల రమణ మూర్తి ని రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జిల్లా ఇన్ ఛార్జ్ అశోద భాస్కర్ బుధవారం నియమించిన విషయం పాఠకులకు విధితమే.ఈ నేపథ్యంలో ఆయన నియామకాన్ని హర్షిస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని మాల మహానాడు కార్యాలయంలో మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మండల అధ్యక్షులు గోపాలరావు మాట్లాడుతూ రమణమూర్తి నియామకంతో జిల్లాలో మాల మహానాడు బలమైన శక్తిగా మారనున్నదని జోస్యం చెప్పారు.ఆయన నియామకానికి కృషి చేసిన వ్యవస్థాపక అధ్యక్షులు అద్దంకి దయాకర్, రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జిల్లా ఇన్ ఛార్జ్ అశోద భాస్కర్, రాష్ట్ర పొలిటి బ్యూరో సభ్యులు చిట్టిమల్ల సమ్మయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎస్సీ వర్గీకరణ పై వివిధ రాజకీయ పార్టీలు అనుసరిస్తున్న విధానాలను తప్పుపట్టారు. దళితులు ఐక్యమత్యంగా ఉండి రిజర్వేషన్ శాతాన్ని పెంచుకునేలా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.దళితులకు 20 శాతం రిజర్వేషన్ పెంచాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ అంశం రాజ్యాంగ వ్యతిరేకమని అన్నారు.2014 నుండి ఎస్సీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు తడికల లాలయ్య, భద్రాచలం నియోజకవర్గం నాయకులు తోటమల్ల విజయరావు, బోళ్ల వినోద్, నాయకులు కుప్పా నిరంజన్, దొడ్డా వెంకటేశ్వర్లు, చింతల నాగేంద్ర, మంచాల చంటి తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిని ప్రశ్నిస్తే చంపుతారా. ..

41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ ఎండీ యూసుఫ్(తబ్బు)
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్)

:హత్య రాజకీయాలకు స్వస్తి పలకాలి.తెలంగాణ ఉద్యమ నాయకుల జోలికొస్తే ఊరుకునేది లేదు 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ ఎండి యూసుఫ్(తబ్బు)అన్నారు.కాలేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన అవినీతిపై పోరాటం చేస్తున్న సామాజిక కార్యకర్త రాజలింగం హత్య మానవతమూర్తులు మేధావులు ఖండించాల్సిన అవసరం ఉన్నది.బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతిని ఎండగడుతూ సామాజిక కార్యకర్త తన బాధ్యతగా హైకోర్టులో కేసు వేయడం జరిగినది.ఈ కేసు వాదిస్తున్న లాయర్ కూడా 6 నెలల క్రితం అనుమానాస్పదంగా మరణించడం రేపు కోర్టులో వాదనలు ఉండగా ఒకరోజు ముందే కేసు వేసిన రాజలింగం హత్య జరగడం పలు అనుమానాలకు దారి తీస్తోంది.అప్పటి భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు కాలేశ్వరం నా రక్తం నా బిడ్డ నా డిజైన్ అని గొప్పలు చెప్పుకున్న కెసిఆర్ ఈ హత్యల వెనుక ఉన్న మాజీ శాసనసభ్యుల్ని వాళ్లను ప్రేరేపించిన కేటీఆర్ ను ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి ఆ కుటుంబానికి న్యాయం చేయాలి.ఎందుకనగా కెసిఆర్ హరీష్ రావును అరెస్టు చేయకపోతే ఈ కేసు పై సాక్షులను కేసును పక్కదోవ పట్టించే ప్రభావం ఉన్న ధర్మేలా వీరిని వెంటనే అరెస్టు చేసి జ్యూడిషియల్ ఎంక్వయిరీ చేసి రాజలింగం న్యాయవాది కుటుంబాలకు న్యాయం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరడం జరుగుతా ఉంది.ఏ ప్రభుత్వమైనా అవినీతికి పాల్పడితే ప్రశ్నించే వారిని ఇలా నిర్ధాక్షంగా చంపేయడం రేపు జరిగే అవినీతిని ప్రశ్నించడానికి ప్రజలు ముందుకు రారు కావున న్యాయవాదులు మేధావులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు అందరూ కూడా ముక్తకంఠంతో ఖండిస్తూ రాజలింగం కుటుంబానికి న్యాయం చేసే వరకు పోరాడవలసిందిగా ఎండి యూసుఫ్(తబ్బు) పిలుపునియ్యడం జరుగుతోంది.



# పూజలకు నోచుకోని నిరుమామిడి మఠం శివాలయం

కబంధ హస్తాల్లో పీఠాధిపతుల భూములు!శివయ్యా... కాపాడుకోలేవా?
44 ఎకరాల దేవాలయ భూములు
అన్యాక్రాంతం





ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో

కేశంపేట మండలంలోని నిరుమామిడి మఠం శివాలయం దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న 44 ఎకరాల భూములు అక్రమించబడుతున్నాయని ఆరోపణలు వెలువడుతున్నాయి. ఆలయ భూములకు సంబంధించిన రికార్డులను వక్రీకరించి నకిలీ వారసులు స్వాధీనం చేసుకున్నారని మండల ప్రజలు, హిందూ ధార్మిక సంఘాలు ఆరోపిస్తున్నారు.భూములపై నకిలీవారసుల ఆధిపత్యం!వసన్యాసులుగా ఉండాల్సిన వీరు, మఠంలోనే సంసారాలు సాగిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పీఠాధిపతులకు చెందిన భూములుగా తారుమారు చేసి దొంగ ఓ.ఆర్.సి పొందినట్లు ఆరోపణలు ఉన్నాయి. అప్పటి పట్వారి, రెవిన్యూ అధికారుల సహకారంతో ఈ అక్రమతలు జరిగాయని అంటున్నారు.ప్లాట్లుగా విక్రయం – శివాలయం వృద్ధికి నోచుకోని స్థితిభూములను ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్లాట్లుగా మార్చి విక్రయించేస్తున్నారు. ఈ భూములలో కొన్ని విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి వినియోగించగా, మిగిలిన భూములను యథేచ్ఛగా విక్రయించి కోట్లాది రూపాయలను స్వాహా చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.ప్రభుత్వం చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్హిందూ ధార్మిక సంఘాలు, మండల ప్రజలు ఈ అక్రమాలను అరికట్టాలని, శివాలయ భూములను తిరిగి దేవాదాయ శాఖకు అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. న్యాయం జరిగే వరకు నిరంతర పోరాటం చేస్తామని, అవసరమైతే మానవ హక్కుల కమిషన్, ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరిస్తున్నారు. ఫిర్యాదుదారులు, గోనె నాగేశ్వర్, హిందూ ధార్మిక సంఘాలు, మండల ప్రజలు.

# హరికృష్ణపై వచ్చిన ఆరోపణలు అవాస్తవం

ప్రజా గొంతుక ఫిబ్రవరి 21 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



-కావాలని అధికార పార్టీ నాయకులను బదనాం చేస్తున్న మీడియా చానళ్లు, -ముక్కు రోజు రాజు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ పై వచ్చిన ఆరోపణలు అవాస్తమని ఇందులో స్థానిక ఎమ్మెల్యే అనుచరుడు కిన్నెర హరికృష్ణపైఛానల్ చేసిన ఆరోపణలు అవాసమని దేవరకొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కు రోజు రాజు అన్నారు, శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూచందంపేట మండలం లోని 4 గ్రామాల మాజీ సర్పంచ్ లు తమ గ్రామాలలో 2022-2023 సంవత్సరం లో పల్లె ప్రకృతి వానలు మరియు బృహత్ వనాల పనులకు సంబందించిన బిల్లులు వారి పదవి కాలంలో ఉన్నప్పుడు పని చేసిన వాటికి ఎంబి ద్వారా వారికి "చెక్ పవర్" ఉన్నందున కొంత బిల్లు లు తీసుకున్నారు, అనంతరం మిగిలిన పెండింగ్ బిల్లులు గత ప్రభుత్వం విడుదల చేయలేదు, కాలక్రమేనా వారి పదవి కాలం పూర్తయిన తర్వాత గ్రామ పంచాయతీ ఖాతాలో "బిల్లులు" జమ చేస్తే కొత్తగా ఎన్నికైన పాలక వర్గం మరియు సర్పంచ్ లు తమకు ఇవ్వరని భావించి. చట్టపరంగా ఎం.బి రికార్డులు ఉన్నందున మాజీ సర్పంచులు "కిన్నెర ట్రేడర్స్" ద్వారా వారికి బిల్లులు చెల్లించాలని ఎంపీడీవో కి వ్రాత పూర్వకంగా మాజీ సర్పంచులు విన్నవించుకున్నారు, తదనంతరం ఎంపీడీవో సైతం జిల్లా ప్రాజెక్టు ఆఫీసర్ పి డి కి వివరించగా "ట్రేడర్" ద్వారా తీసుకునే అవకాశం ఉన్నందున " కిన్నెర ట్రేడర్స్" ద్వారా బిల్లులు చెల్లించడం జరిగింది. ఇందులో ఎలాంటి అవినీతి జరగలేదు కావాలని కొందరు అగ్రకులాల నాయకులు తమ నాయకుని ఎదుగుదలను చూడలేక లేనిపోని అబండాలు వేసి కాంగ్రెస్ పార్టీకి మాయని మచ్చ తీసుకొస్తున్నారని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముక్కు రోజు రాజు అన్నారు, కొంతమంది కాంగ్రెస్ పార్టీలో ఉన్న అసమ్మతి నేతలు, మరియు ఎమ్మెల్యే కు గిట్టని వారు, ప్రతిపక్ష పార్టీతో చేతులు కలిపి ఉద్దేశ్యపూర్వకంగా స్థానిక ఎమ్మెల్యే ను , యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ బద్నామ్ చేయడానికి కుట్రలు పన్నిన్నారు. ఆయన అన్నారు, కార్యక్రమంలో దేవరకొండ, చింతపల్లి, చందంపేట, కొండమల్లేపల్లి, యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మంగ్య నాయక్, మహమ్మద్ ఇస్మాయిల్, కొండ్రపల్లి సుజిత్ యాదవ్, దుబ్బాచరణ్, నేనావత్ మోతిలాల్, మునుకుంట్ల శేఖర్ గౌడ్, రసీల్ తదితరులు పాల్గొన్నారు,

# రాష్ట్ర బడ్జెట్ లో విద్యకు15 శాతం నిధులు కేటాయించాలి

## డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్,జిల్లా కార్యదర్శి నరేష్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామనే హామీ నిలబెట్టుకొవాలని,నిధులు కేటాయించకపోవడం వివక్షతకు దారిచూపుతుందని డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్,జిల్లా కార్యదర్శి సిహెచ్ నరేష్ అధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో డి ఆర్ ఓ వై గణేష్ గారికి వినతిపత్రం ద్వారా ప్రభుత్వానికి తెలిపారు.ఈ సందర్భంగా రాజేందర్,నరేష్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో కేవలం 7 శాతం నిధులు మాత్రమే కేటాయించారు. రానున్న 2025-26 బడ్జెట్ లోనైనా ఎన్నికల హామీ ప్రకారం 15 శాతం నిధులు కేటాయించి మాట నిలబెట్టుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కరువై విద్యార్థులు సమస్యల మధ్య చదువులు సాగిస్తున్నారని అసర్ నివేదిక స్పష్టం చెసిందన్నారు.అసర్ నివేదిక ప్రకారం 5.4 శాతం పాఠశాలలో టాయిలెట్స్ లేవని 19 శాతం బడులు పాడుబడ్డాయని పేర్కొన్నది. పాఠశాల లో 27శాతం బాలికలకు ముత్రశాలల సౌకర్యం లేవని అసర్ నివేదిక తేల్చిందన్నారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన 2024 అబ్ స్ట్రాక్ నివేదిక ప్రకారం 11.95 శాతం పిల్లలు డ్రాప్ అవుట్ గా మారి బడి బయట ఉన్నారని తెలియజేసిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన అంతర్జాతీయ మోడల్ స్కూల్ ల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేయాలని ,ప్రతి మండల కేంద్రంలో ప్రారంభించాలని విన్నవిస్తున్నామన్నారు.గురుకులాలకు,సంక్షేమ వసతి గృహాలకు పక్కా భవనాలను నిర్మించాలని కొరుతున్నామన్నారు.పాఠశాలలో మధ్యాహ్న భోజనం,గురుకులాలలో ,సంక్షేమ వసతి గృహాలలో పౌష్టికాహారం అందించాలని ,ప్రభుత్వ పర్యవేక్షణ మరింత పకడ్బందీగా చేయాలి. ప్రభుత్వ విద్యాలయంలో నాణ్యమైన ,సమాన విద్యను అందించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను పరిరక్షించాలని డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్,జిల్లా కార్యదర్శి నరేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

# మెదక్ ఏరియా ఆసుపత్రిని అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

## ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి)





డ్రగ్ స్టోర్ ద్వారా జిల్లాలో ఉన్న అన్ని ఆరోగ్య కేంద్రాలకు సకాలంలో మందులు సరఫరా చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు,శుక్రవారం జిల్లా కేంద్రంలోని డ్రగ్ స్టోర్, మెదక్ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా డ్రగ్ స్టోర్ ను పరిశీలించి , స్టోర్ ద్వారా ఏ ఏ మందులు సరఫరా అవుతున్నాయి , మందుల స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు.. మెదక్ ఏరియా ఆసుపత్రిలో వ్యాధి నిరోధక టీకాల నిలువ చేయు గదిని ప పరిశీలించారు, 18 సంవత్సరాల నిండిన వారికి కంటి పరీక్ష చేయు విధానాన్ని స్వయంగా రోగులను అడిగి తెలుసుకున్నారు, కలెక్టర్ స్వయంగా కంటి పరీక్ష చేయించుకున్నారు. అనంతరం ఫిజియోథెరపీ సెంటర్ సేవలను సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు , డిప్యూటీ కార్యాలయాన్ని పరిశీలించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు, డెంటల్ విభాగాన్ని పరిశీలించి సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వైద్య సేవలు ప్రణాళిక బద్ధంగా విస్తృత పరచాలని, అన్ని వ్యాధులకు సంబంధించిన మందులు నిల్వ ఉంచుకోవాలని, జిల్లా డ్రగ్ స్టోర్ ద్వారా అన్ని ఆరోగ్య కేంద్రాలకు మందులు సరఫరా జరుగుతుందని తెలిపారు, జిల్లాలోని అన్ని %ూ౅జ%లలో 100% ఇమ్యునైజేషన్ సేవాలందించాలన్నారు.. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలన్నారు.%ూ౅జ%లలో డెలివరీలను మెరుగుపరచాలని, ప్రభుత్వ డెలివరీలను పెంచడం ద్వారా సాధారణ ప్రసవాల శాతం పెంచేందుకు అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఓ శివదయాల్, డాక్టర్ శివరాం, యునైజేషన్ అధికారిని మాధురి, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ నవీన్, సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతుల్లేనిరెడిమిక్స్కంపెనీలపైసిపిఐపార్టీపోరాటం

రెడిమిక్స్ కంపెనీలపై తక్షణ చర్యలు తీసుకోవాలి .సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నర్ర గిరి, మండల కార్యదర్శి యాదగిరి ప్రజా గొంతుక /శంషాబాద్



రంగారెడ్డి జిల్లా, కొత్వాల్ గూడ ఔటర్ రింగ్ రోడ్ పక్కన ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తున్న రెడిమిక్స్ కంపెనీలపై సిపిఐ పార్టీ తక్షణ చర్యలు కోరుతోంది.సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్య గిరి, మండల కార్యదర్శి యాదగిరి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5న జిల్లా కలెక్టర్ కి అధికారిక వినతిపత్రం అందజేయడం జరిగింది.వినతిపత్రం అనంతరం, వారం పది రోజులకు స్థానిక ఎమ్మార్వో తమ సిబ్బందిని పంపించి రెడిమిక్స్ కంపెనీలను ఫిల్ చేయించినప్పటికీ, యజమాన్యం ప్రభుత్వ అధికారులకు తెలియకుండా, గుట్టు తప్పుడు కాకుండా, కాలుష్యంతో కూడుకున్న కంపెనీలను యధావిధిగా నడిపిస్తున్నారు.మళ్లీ స్థానిక ఎమ్మార్వో కు సిపిఐ పార్టీ పక్షాన ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రభుత్వ అధికారులు ఈ విషయంపై సత్వర చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తోంది. యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి.కాలుష్య నియంత్రణకు తగిన చర్యలు చేపట్టాలి ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుస్తున్న కంపెనీలను వెంటనే నిలిపివేయాలి.పోరాటం కొనసాగింపు:ప్రజల ఆరోగ్య భద్రత, పర్యావరణ పరిరక్షణ కోసం సిపిఐ పార్టీ నిరంతరం పోరాడుతుందని నాయకులు స్పష్టం చేశారు.

# శ్రీవాణి కళాశాలలో ఘనంగా ట్రెడిషనల్ డే సెలబ్రేషన్స్.

## ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్





భారతదేశం లోని విభిన్న సాంప్రదాయాల ఆవశ్యకత విద్యార్థులకు తెలియజేయాలని శ్రీవాణి కళాశాలల సెక్రటరీ కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక అన్నారు.శుక్రవారం రోజున సుల్తానాబాద్ లోని స్థానిక శ్రీవాణి డిగ్రీ , పీజీ కళాశాలలో ట్రెడిషనల్ డే సెలబ్రేషన్స్ అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతోపాటు అన్ని అంశాలపై అవగాహన కల్పించడానికి మన దేశంలోని వివిధ రాష్ట్రాల సంస్కృతి సాంప్రదాయాలు విద్యార్థులకు తెలియపరచడానికి కళాశాలలో ట్రెడిషనల్ డే సెలబ్రేట్ చేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్ మాట్లాడుతూ, విద్యార్థులు ట్రెడిషనల్ డే లో భాగంగా వివిధ రాష్ట్రాల వేషధారణతో పాటు వివిధ రాష్ట్రాల వంటకాలను వివిధ సంస్కృతులను తెలియజేసే పోస్టర్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ, డిగ్రీ విద్యార్థులతో పాటు జూనియర్ కళాశాల విద్యార్థులకు కూడా అవగాహన కల్పించడానికి ఇంటర్ విద్యార్థులను కూడా భాగస్వాములు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కు రూ.1కోటి 55 లక్షల ఆదాయం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-





నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో రైతులు సాగు చేసిన పత్తి పంటలు ప్రభుత్వం సిసిఐ ద్వారా కొనుగోలు చేశారు.పత్తి కొనుగోలు వ్యవహారంలో 1 శాతం ఫీజు మార్కెట్ యార్డ్ కు చెల్లించవలసి ఉంటుంది. దీంతో ఈ ఏడాది పత్తి కొనుగోలు వల్ల 1శాతం రూపంలోరూ.1 కోటి 55 లక్షల 34వేల 554 ఆదాయం వచ్చినట్లు మార్కెట్ కార్యదర్శి నరసింహులు వెల్లడించారు. అచ్చంపేట మార్కెట్ యార్డ్ పరిధిలో 3 జిన్నింగ్ పత్తి మిల్లులు ద్వారా 7741 మంది రైతుల నుండి 2 లక్షల 11వేల 834 క్వింటాల్ పత్తిని కొనుగోలు చేశారు. దీని ద్వారా 1 శాతం మార్కెట్ ఫీజు ఆధారంగా అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కు భారీ ఆదాయం సమకూరుంది.

# పత్తి పంటను సీసీఐ కొనుగోలు చేయాలని జిల్లా అదనపుకలెక్టర్‌కువినతి

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా

ప్రజా గొంతుక ప్రతినిధి /ములుగు (ఫిబ్రవరి 21)




ములుగు జిల్లాలోని సంవత్సరంలో 2024-25 పత్తి పంట సుమారు 15000 ఎకరాలలో సాగు అయినది. అధిక వర్షాల వలన ప్రతి పంట ఆలస్యంగా రావడం జరిగింది. కావున ఈ జిల్లాలో ప్రతి పంటను ఫిబ్రవరి నెల ఆఖరి వరకు కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజాద్ పాషా మాట్లాడుతూ సాంకేతిక కారణాలతో సీసీఐ బంద్ అయింది అని చెప్పి గత వారం రోజులుగా సీసీఐ ని బంద్ చేయడం మూలంగా రైతులు ప్రైవేట్ వ్యాపారస్తుల మీద ఆధారపడి తక్కువ ధరకే అమ్మడం మూలంగా రైతులు ఆర్థికంగా నష్టపోయి అప్పుల పాలవుతున్నారన్నారు. మద్దతుర లేని మూలంగా.కావున ములుగు జిల్లా అధికారులు రైతుల కోసం జోక్యం చేసుకొని సీసీఐని వెంటనే మళ్ళీ ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం చేశారు అదేవిధంగా ములుగు జిల్లాలో మిర్చి పంట సుమారు 25వేల ఎకరాలలో సాగైందన్నారు మిర్చి పంటను ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి కింటాకు 25 వేల రూపాయల ఇవ్వాలని. రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం డిమాండ్ చేయడం జరిగింది కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు. సీనియర్ నాయకులు ఇంజన్ కొమరయ్య. రైతు సంఘం నాయకులు బోడ రమేష్ వట్టం సమ్మయ్య. జేరిపోతుల పైడి కల్తి రవి తదితరులు పాల్గొన్నారు.



# పట్టిసీమ మహాశివరాత్రి ఉత్సవాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలి. ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ ఏం వెంకటేశ్వరరావు.

(ప్రజా గొంతుక న్యూస్,పోలవరం.)

శ్రీ భద్రకాళి సమేత విశ్వేశ్వర స్వామి క్షేత్రమైన పట్టిసీమ మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను పోలవరం డిఎస్పి, సీఐ బాల సురేష్, పవన్ కుమార్ శుక్రవారం పరిశీలించారు ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ భక్తుల అనుగుణంగా ఏర్పాట్లు ఉండాలని. నిర్వహణ ప్రణాళిక బద్ధంగా ఉండాలని. పోలీస్ డిపార్ట్మెంట్ నిరంతరం పర్యవేక్షించాలని . క్యూలైన్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్యూ లైన్ లో అవసరమైన మేరకు లైటింగ్ ఉండాలని అన్నారు. ముఖ్యంగా తొక్కిసలాట జరగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. క్షేత్ర పరిధిలో అన్నిచోట్ల సమాచారం బోర్డులు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఇతర అధికారులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకి బారికేడ్స్ ఏర్పాటు కై సహకరించిన

ఏకే ఫౌండేషన్ సేవలు అభినందనీయం హాలియాయి ఎస్సై సతీష్ రెడ్డి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: హాలియా: ఫిబ్రవరి: 21




నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా పట్టణం మిర్యాలగూడ రోడ్డు లో రెండు చోట్ల బారికేడ్లును ప్రారంభించిన ఎస్ ఐ సతీష్ రెడ్డి మరియు ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ హాలియా మున్సిపాలిటీలోని మిర్యాలగూడ రోడ్డునందు ప్రతి నిత్యం వేల కొద్దీ వాహనాలు తిరుగుతున్నాయి, గడిచిన రెండు మూడు సంవత్సరాలలోనే పదుల సంఖ్య లో రోడ్డు ప్రమాదాలు జరిగి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. అట్టి విషయం గమనించిన ఏకే ఫౌండేషన్ చైర్మన్, హై కోర్ట్ అడ్వకేట్ కట్టెబోయిన అనిల్ కుమార్ రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా వాహనాల యొక్క వేగాన్ని తగ్గించినట్లయితే కొంత మేరకు ప్రమాదాల నివారణ చేయొచ్చు అని భావించి పోలీస్ శాఖ వారిని సంప్రదించి బారికేడ్లు ఏర్పాటు కి తమ ఫౌండేషన్ తరుపున సహకారం అందిస్తాము అని విన్నతి పత్రాన్ని హాలియా ఎస్సై సతీష్ రెడ్డికి అందజేయడం జరిగినది దానికి సానుకకూలంగా స్పందించిన ఎస్ ఐ పోలీస్ శాఖ తరుపున సహకారం అందించి ఈ రోజు హాలియా పట్టణం మిర్యాలగూడ రోడ్డు లో రెండు చోట్ల బారికేడ్లును ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎస్ ఐ సతీష్ రెడ్డి.ఈ సందర్భంగా హాలియా ఎస్సైసతీష్ రెడ్డి మాట్లాడుతూ గత పది రోజులుగా కష్టపడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకి దాదాపు 30 వేల రూపాయలతో రెండు చోట్ల బారికేడ్లు ఏర్పాటు చేసిన ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ ని మరియు ఫౌండేషన్ సభ్యులను అభినందిచారు అదే విధంగా ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ నెమ్మదిగా వాహనాలు డపాలని, సురక్షితంగా గమ్యం చేరాలని ప్రజల భద్రత కై మా పోలీస్ శాఖ ఎప్పుడూ నిరంతరం అందుబాటులో ఉంటామాని తెలిపారు.ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ మాట్లాడుతూ, "ప్రజల ప్రాణాలను కాపాడేందుకు రహదారి భద్రత చర్యలు తీసుకోవడం మా బాధ్యతగా భావిస్తున్నాం. భవిష్యత్తులో మరిన్ని భద్రతా ఏర్పాట్లు చేయనున్నాం" మరియు ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఏకే ఫౌండేషన్ చైర్మన్, హై కోర్ట్ అడ్వకేట్ కట్టెబోయిన అనిల్ కుమార్, సాయి బృందవన్ కాలనీ అధ్యక్షులు అలుగుల శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ శాఖ, జానీ మైకల్, మన్నెం కోటి, మోకారాల అనిల్, గంగుల అంజి యాదవ్, మేకల శివ యాదవ్, కొత్తపల్లి ప్రసాద్ ముదిరాజ్, వల్లందాసు సైదులు గౌడ్, అనుముల మధు, మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు

# కెసిఆర్ పగటి కలలు కనడం మానుకోవాలి,

మెదక్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫీజ్ మోల్సాబ్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది)



రాష్ట్రము లో మళ్ళీ అధికారం లోకి వస్తా నని కెసిఆర్ పగటి కలలు కంటున్నారని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్ అన్నారు, 14నెలలు గా అజ్ఞతం లొ ఉన్న ఆయనకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ఎలా కనబడుతుందని ప్రశ్నించారు, కెసిఆర్ కు ఎన్నికల అప్పుడే మాత్రమే ప్రజలు గుర్తుకొస్తారు, ప్రజలు కష్ట పడి ప్రతి పక్షం లొ కూర్చోబెడితే ప్రజా తీర్పును గౌరవించ లేదు, అసెంబ్లీ వైపు రాలేదు అని విమర్శించరు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామానికి చెందిన ఏనుగు రంగారెడ్డి సబిత దంపతుల కుమారుడి వివాహ వేడుకలలో పాల్గొన్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి.ఏనుగు సిసింద్రి రెడ్డి శ్రీవాణి నూతన దంపతులను ఆశీర్వదించిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బిఆరెస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు మెట్టు మహేశ్వర్ రెడ్డి మాజీ ఎంపిటిసి కొండ యాదగిరి,వినుకొండ సత్యనారాయణ దోసపాటి అశోక్, చిదుగుల్ల లింగస్వామి, చీర్క అశోక్ రెడ్డి ఏనుగు సాయిరెడ్డి తాళ్ల రమేష్, చిదుగుల్ల నవీన్ పిల్లి శేఖర్, నల్లెంకి సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రేటర్ హైదరాబాద్ నూతన స్టాండింగ్ కమిటీ సభ్యులుగా వి.జగదీశ్వర్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 21 (ప్రజాగొంతుక):

కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాల తర్వాత గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీగా ఏకగ్రీవంగా ఎన్నికవడం చాలా సంతోషంగా ఉందని,తనపై నమ్మకంతో సీఎం .ఏ.రేవంత్ రెడ్డి ,మంత్రులు పొన్నం ప్రభాకర్,దుద్దిల శ్రీధర్ బాబు, మేయర్.గద్వాల్ విజయలక్ష్మి లకు జగదీశ్వర్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సీఎం,మంత్రులు నాయకత్వంలో గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి పక్క ప్రణాళికతో ముందుకు సాగుతామని ఆయన అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని,తమ దృష్టికి వచ్చిన ప్రతి మౌళికవసతుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని కాలనీ,బస్తీల అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపట్టేలా చూస్తామని తెలిపారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్

# నాలాల విస్తరణ పనులకు పిఎసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 21 (ప్రజాగొంతుక):



శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో రూ.79 కోట్ల 58 లక్షల అంచనా వ్యయంతో నాలల విస్తరణ పనులు చేపడుతున్నట్లు పిఎసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.శుక్రవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని గఫుర్ నగర్ కాలనీలో జంక్షన్ నుండి దుర్గం చెరువు వరకు రూ.11 కోట్ల 55 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే (%=జజ% బాక్స్ డ్రైన్ ) వరద నీటి కాలువ నిర్మాణం పనులకు కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ %హచీణ్గా% ఫేస్ 2 లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రూ.79 కోట్ల 58 లక్షల రూపాయలతో అంచనా వ్యయం తో నాలల విస్తరణ పనులు చేపట్టడంతో ఎన్నో ఏండ్ల వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని, దానిలో భాగంగా గఫుర్ నగర్ కాలనీ నుండి దుర్గం చెరువు వరకు రూ.11 కోట్ల 55 లక్షల రూపాయలతో నాల విస్తరణ పనులు ఆర్ సి సి బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులు, ఆర్ సి సి బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం నాల విస్తరణ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని గాంధీ తెలిపారు.నాలా విస్తరణ పనులకు అందరూ సహకరించాలని , ఒక్కప్పుడు వరదలు వస్తే కంటి మీద కునుకు లేకుండా ప్రజలు తీవ్ర ఆందోళన తో ఇబ్బందులకు గురయ్యేవారు అని, కానీ నేడు సమస్య లేకుండా మళ్ళీ పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగినది అని, ఈ రోజు పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,నాలల విస్తరణ పనులతో లోతట్టు, ముంపు ప్రాంతాలకు ఉపశమనం లభించింది అని ప్రజా అవసరాల దృష్ట్యా ప్రథమ ప్రధాన్యత లో విస్తరణ పనులు చేపట్టాలని ,నాలల విస్తరణ పనులలో వేగం పెంచాలని ,యుద్ధప్రాతిపదికన పనులుప్రారంభించాలని,అధికారులకు ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో %హచీణ్గా% అధికారులు %ణజు% రాజు, %ూజు% నిఖిల్,మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజు, సీనియర్ నాయకులు ఉట్ల కృష్ణ, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ చౌదరి, తిరుపతి, శ్రావణ్ యాదవ్, ఉట్ల దశరథ్, రజినీకాంత్,శ్రీనివాస్, కావూరి అనిల్ , నరేష్, వినయ్ స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామ సొసైటీ ఎరువుల షాపును మరియు జెడ్పీ ఎస్ఎస్ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి

**ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):**








వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి రావడం జరిగింది.నల్లబెల్లి గ్రామంలో ఉన్నటువంటి సొసైటీ ఎరువుల షాపును మరియు జడ్పీఎస్ఎస్ స్కూలును ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది.సొసైటీ ఎరువుల షాపు గుమస్తతో మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించాలని సూచనలు చేయడం జరిగింది.అనంతరం రైతులతో మాట్లాడుతూ ఎకరానా ఎరువులు ఎన్ని బస్తాలు వేస్తారు అని రైతులను అడుగుతే రైతులు చాలా చక్కగా చెప్పడం జరిగింది.అనంతరం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మరియు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మాంటెర్ కమిటీ సభ్యులు బిర్రు మహేందర్ మాదిగ మాట్లాడుతూ మేడం మా గ్రామం పెద్ద గ్రామం ఈ ఎరువుల సొసైటీ కింద అనంతారం చంద్రు తండా ఆర్డీ తండా  జగన తండా కుమ్మరిగూడెం తిమ్మాపురం గుంటూరు పల్లి తదితర ప్రాంతాలకు చెందిన రైతులు నల్లబెల్లి గ్రామ ఎరువుల సొసైటీ షాపు లోనే ఎరువులను రైతులు కొనుగోలు చేయడం జరుగుతుంది.మా గ్రామానికి సంబంధించిన ఎరువుల సొసైటీ గోదాములు సుమారుగా ఒక 60 సంవత్సరాల నుండి ప్రభుత్వ గోదాములుగా మా గ్రామంలో ఉన్నవి కావున మా గ్రామానికి సంబంధించిన ఎరువుల సొసైటీని మా గ్రామంలోనే కొనసాగించాలని మా గ్రామ ఎరువుల సొసైటీని ఉప్పరపల్లి గ్రామానికి పంపిస్తామని కొద్దిరోజుల క్రితం పేపర్లో రావడం జరిగింది.మేడం అని అడిగితే దానికి కలెక్టర్ క్లియర్గా చెప్పడం జరిగింది.ఎవరి మాటలకు మోసపోవద్దని మీ గ్రామానికి సంబంధించిన సొసైటీ ఎరువుల షాపును మీ గ్రామంలోనే నిర్వహిస్తామని ఇది మార్పుచేర్పు లకు అవకాశం లేదని చాలా చక్కగా రైతుల ముందు చెప్పడం జరిగింది దానికి రైతులు ఆనందంతో సంతోషాన్ని వ్యక్తపరిచారు.అనంతరం నల్లబెల్లి గ్రామ జెడ్ పి ఎస్ ఎస్ స్కూల్ సందర్శించి ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో మాట్లాడడం జరిగినది.టెన్త్ క్లాస్ పిల్లలకు జిల్లాలో టాప్ ర్యాంకు తీసుకురావాలని టీచర్లకు మరియు విద్యార్థిని విద్యార్థులకు సూచనలు చేయడం జరిగింది.తర్వాత పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎస్ఎస్సి బోర్డు ఎగ్జామ్ రాసే కొరకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు 6,7,8,9 తరగతుల విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ లు పంపిణీ చేయడం జరిగింది.ఏది ఏమైనా మా గ్రామానికి జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో రావడం చాలా సంతోషం శుభదాయకం.

## మాతృభాషా దినోత్సవం...

ప్రజా గొంతుక న్యూస్
గుర్రంపోడు...

తెలుగు భాష
తెలుగోడి భాష
అమ్మతనం సంతరించిన
ఆత్మ గౌరవం తపించేలా
బ్రతుకు జీవనోపాధికి
బరిసెలుగా వాడుక
బ్రతుకును సాగిస్తున్న
భాష దేనికి సంకేతం
భావాన్ని వ్యక్త పరచడానికి
బలమైన వాదాన్ని
లేవనెత్తుటకే  కదా
మనుషుల ముచ్చట్లు
సంఘాల సరిదిద్దులు
వనరుల మేలుకొరకై
ఊపిరి పోస్తున్న
జీవ వాయువా
జనాలకు తెలియని
జటిలమైన
కఠినమైన
కనిపించని సంతవా
అంగట్లో పేర్చిన
అవసరాల సృష్టివా
తెలుగుని మెట్టుగా
అల్లుకున్న బ్రతుకు
నిచ్చెన సామర్థ్యంమెంతా
అడుగడుగునా
సంతరిస్తున్న అలరిస్తున్న
ఆదరిస్తూ నడుస్తున్న
తెలుగు నేల ప్రతిభ
పాటవమేనా
ప్రజల ప్రకృతితనాన్ని
దైవత్వం నోచుకున్న
అభిషేకము
స్వచ్ఛమైన పాలతనమా
సరిగమల సంకేతమా
సరితూకము లేని
సమ భావన రూపమా
సాటి భాషల
ధూర్త లక్షణాలకు
సరియైన సహనం
నిండైన సహజ తత్వం
నిటారు తత్వాన్ని
శంకించలేని భావమా
శతాబ్దాల చరిత
భాషనే అనవాళ్లుగా
పరితపిస్తున్న
తెలుగు నేల
విలువైన సంప్రదాయాలకు
నిలయమా
భరత జాతికి
తనవంతైన
బంగారు తాపన%శీ
%      అద్దిన బలమైన
గుమ్మం దారులు
సిరులు సంపదలకు
శీర్షికగా గ్రంధాలు
రుచుల మేలవింపునకు
ఉగాది రోజున
ఉదయిస్తున్న
కొత్త సంవత్సరపు
సంకేతాలు ఎన్నో
సహృదయంతో
సంధిస్తున్న
అక్షరాల మేళవింపును
ఆదరిస్తున్న అందరికీ
మాతృభాష దినోత్సవ
శుభాకాంక్షలు!!

ఇట్లు,
రేఖల ప్రభాకర్
డి ఈ ఈ



# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ప్రేరణసదస్సు




పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువైన సూచనలు అందించాలి
విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకోవాలి.టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు ఎం.లక్ష్మీ నివాస్
ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో

తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ప్రేరణ సదస్సు ఘనంగా నిర్వహించారు.యద్భావం... తద్భవతి.మీరు ఎంత ఉన్నతంగా ఆలోచిస్తారో... అంత గొప్ప లక్ష్యాలను చేరుకుంటారు.ఈ సూక్తిని ప్రేరణగా తీసుకుని, విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకొని ప్రణాళికాబద్ధంగా చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించడమే ప్రధాన ఉద్దేశం. రాష్ట్ర అధ్యక్షులు ఎం . లక్ష్మీ నివాస్ మాట్లాడుతూ "విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకోవాలి.పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువైన సూచనలు అందించాలి.ప్రతీ విద్యార్థి ప్రణాళికబద్ధమైన చదువుతో విజయాన్ని సాధించాలనే సంకల్పంతో ముందుకు సాగాలి.కార్యక్రమంలో పాల్గొన్నవారు టీఎస్ఎస్ఓ నాయకులు:రఘు ముదిరాజ్,సుధాకర్, రాజేంద్ర నగర్ కమిటీ సభ్యులు,ప్రిన్సిపల్,సుధారాణి,వైస్ ప్రిన్సిపాల్,శ్యాంసుందర్,ఈ సదస్సు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపి, మంచి ఫలితాల దిశగా వారిని ప్రోత్సహించింది.తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తుందని నాయకులు పేర్కొన్నారు.

# సైబర్ క్రైమ్ వల్ల కలిగే నష్టాలు

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలు ఏంటి?**

**ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో**




ప్రపంచవ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం వల్ల మానవుని ఆలోచన విధానములో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. కష్టపడకుండానే సాంకేతికతను ఉపయోగించి అధిక లాభాలను సంపాదించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ సాంకేతిక పురోగతితో ప్రపంచం డిజిటల్  యుగంలోకి ప్రవేశించింది. అయితే, ఇంటర్నెట్ వినియోగం పెరిగినప్పటి నుంచి సైబర్ క్రైమ్ కూడా పెరుగుతోంది.వ్యక్తిగత గోప్యత నుంచి ఆర్థిక నష్టాల వరకు అనేక సమస్యలకు ఇది దారితీస్తోంది.ఈ సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు అందరికీ ఉపయోగపడే విధంగా ఉండాలి. సైబర్ క్రైమ్ వల్ల అనేక నష్టాలు జరుగుతున్నాయి.ఆర్థిక నష్టాలు సైబర్ దుండగులు బ్యాంకింగ్ సిస్టమ్స్‌ను హ్యాక్ చేసి ప్రజల బ్యాంకు ఖాతాలు ఖాళీ చేయడం, ఫిషింగ్  ద్వారా వ్యక్తిగత డేటా దొంగిలించడం సాధారణంగా కనిపించే నేరాలు.వ్యక్తిగత గోప్యతకు ముప్పు హ్యాకింగ్, డేటా లీక్స్, డార్క్ వెబ్‌లో వ్యక్తిగత సమాచారం అమ్మడం వల్ల వినియోగదారుల గోప్యతకు పెద్ద ముప్పుగా మారుతోంది.సోషల్ మీడియా మోసాలుఫేక్ అకౌంట్ల ద్వారా మోసాలు చేయడం, బ్లాక్‌మెయిలింగ్, ఆన్‌లైన్ వేధింపులు పెరిగిపోతున్నాయి.ప్రభుత్వ మరియు సంస్థల సమాచారానికి హానిఇతర దేశాల హ్యాకర్లు ప్రభుత్వ వెబ్‌సైట్లు హ్యాక్ చేసి దేశ భద్రతకు ముప్పు కలిగించే ప్రమాదం ఉంది.మానసిక ఒత్తిడి సైబర్ బులీయింగ్, సోషల్ మీడియా మోసాలు, వ్యక్తిగత సమాచారం లీక్ కావడం వల్ల చాలా మంది మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నారు.ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు కఠినమైన చట్టాలు మరియు శిక్షలు సైబర్ క్రైమ్ నియంత్రణ కోసం భారత ప్రభుత్వం ఇప్పటికే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం – 2000 అమలు చేసింది. అయితే, ఈ చట్టాన్ని మరింత కఠినతరం చేయడం అవసరం. అవగాహన కార్యక్రమాలుసైబర్ నేరాల గురించి ప్రజల్లో అవగాహన పెంచడం ఎంతో అవసరం. విద్యా సంస్థలు, కంపెనీలు, ప్రభుత్వ సంస్థలు సైబర్ భద్రతపై శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలి. సైబర్ సెక్యూరిటీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ బలోపేతంసైబర్ నేరగాళ్లను గుర్తించి, నేరాలను అడ్డుకోవడానికి ప్రభుత్వం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలి. స్పెషల్ సైబర్ క్రైమ్ విభాగాలను ఏర్పాటుచేయాలి.ఫినాన్షియల్ ట్రాన్సాక్షన్ల భద్రతఆన్‌లైన్ పేమెంట్స్‌కు మరింత భద్రత కల్పించేందుకు బ్యాంకింగ్ వ్యవస్థలో కఠినమైన అమలు చేయాలి.హెల్ప్‌లైన్‌లు మరియు ఫిర్యాదుల పరిష్కారంసైబర్ నేరానికి గురైన వారు తక్షణమే సహాయం పొందేందుకు ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లు, ఆన్లైన్ పోర్టల్స్ ఏర్పాటు చేయాలి. ఉదాహరణకు, భారత ప్రభుత్వం సైబర్ క్రైమ్ ఫిర్యాదుల పోర్టల్ ఉంచాలి. ఇంటర్నేషనల్ కోఆపరేషన్సైబర్ నేరాలు సరిహద్దులను దాటే నేరాలుగా మారాయి. అందుకే, ఇతర దేశాలతో కలిసి కమీషన్లు, ఒప్పందాలు కుదుర్చుకుని సైబర్ క్రైమ్ నిరోధానికి చర్యలు తీసుకోవాలి.సైబర్ క్రైమ్ నుంచి రక్షణ పొందేందుకు ప్రభుత్వం తీసుకునే చర్యలతో పాటు, ప్రతి వ్యక్తి కూడా ఆన్‌లైన్‌లో జాగ్రత్తలు పాటించాలి.అనుమానాస్పద లింక్స్ క్లిక్ చేయకూడదు, స్ట్రాంగ్ పాస్‌వర్డ్స్ ఉపయోగించాలి, మరియు వ్యక్తిగత సమాచారం షేర్ చేయడంలో సంతృప్తి కలిగి ఉండాలి. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, మరియు సామాన్య ప్రజలు కలిసి పనిచేసినప్పుడే సైబర్ నేరాలను గుర్తించి వెంటనే తగ్గించగలుగుతాం. సైబర్ భద్రత మనందరి బాధ్యత. ఇకనైనా ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలి ఇలాంటి అనుమానాలు ఉన్న వెంటనే సైబర్ క్రైమ్ సంస్థలకు ఫోన్ చేసి విషయం తెలియజేయాలి. స్థానికంగా ఉన్న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి ఇలాంటి సైబర్ క్రైమ్ నేరాలు జరగకుండా జాగ్రత్త పడాలి. నేను ప్రపంచవ్యాప్తంగా సైబర్ మోసాలకు బలైతున్న వాళ్ళు ఎందరో ఉన్నారు ఇకనైనా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా సాంకేతికతను ఉపయోగించుకోవాలి. ఇకనైనా ఎలాంటి మెసేజ్లు వచ్చినా ఎలాంటి వాటి గూడంగా స్పందించి వెంటనే క్లిక్ చేయకూడదు ఒకవేళ అలా చేసిన సో పూర్తి సమాచారం మనము సైబర్ నేరస్తులకు అందజేసిన వాళ్ళం అవుతాం కనుక వాళ్లు అదే అదనుగా తీసుకొని బ్యాంకు ఖాతాల్లో ఉన్న డబ్బులను కాల్ చేసే ప్రమాదం ఉంది. ఇకనైనా ప్రతి ఒక్కరూ సాంకేతికత పరిజ్ఞానం గురించి తెలుసుకొని జాగ్రత్తగా ఉంటే సైబర్ నేరాలను అరికట్టవచ్చు. ప్రభుత్వాలు వెంటనే ఎప్పటికప్పుడు సైబర్ క్రైమ్ గురించి హెచ్చరికలు జారీ చేస్తూ ప్రజలను అప్రమత్తం చేసే విధంగా ప్రయత్నాలు మొదలు పెట్టాలి. ప్రజలకు అవగాహన కలిగించి సరైనటువంటి సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలియజేసి సైబర్ క్రైమ్ మోసాలను అరికట్టాల్సిన పూర్తి బాధ్యత ప్రభుత్వం పైననే ఉన్నది.



# ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులని గెలిపించి సత్తా చాటాలి

ప్రభుత్వం మరలా కులగణను చేయడం బీసీ సంఘాల విజయమే ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్

ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 21) సూర్యాపేట: ఈనెల 27 తారీఖున జరిగే వరంగల్, ఖమ్మం, నల్లగొండ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించి సత్తా చాటాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆయన నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడుస్తున్నా కానీ అగ్రకులాలే ఆధిపత్యం చెలాయిస్తూ ఎన్నికల్లో బీసీలను ఓట్లు వేసే యంత్ర పరికరాలుగా వాడుకుంటున్నారని విమర్శించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణను చేపడతామని ఇచ్చిన హామీ మేరకు చేపట్టి తూతూ మంత్రంగా చేపట్టి బీసీలను 42 శాతం చూపించడంతో బీసీ జెఏసి, బీసీ సంఘాల, పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం మరలా కులగణన చేయించడం ఎంబిసీ, బీసీ సంఘాల విజయమేనని అన్నారు. బీసీల్లో విప్లవం రాబోతుందని ఎన్నికల్లో అన్ని పార్టీలు పావులుగా వాడుకొని మోసం చేస్తున్నాయని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు సంవత్సరానికి లక్ష కోట్ల బడ్జెట్ కేటాయించాలని, బీసీ విద్యార్థులకు ఉన్నత విద్య కు పది లక్షల రూపాయలు కేటాయి ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ సంఘాలు, బీసీ మేధావులు, బీసీ పట్టభద్రులు ఐక్యమై బహుజనుల అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చాంద్ పాషా, కుంభం నాగరాజు, వల్లాల సైదులు, ఆవుల అంజయ్య, కుంభ వెంకన్న, వట్యాల శేఖర్, బడుగుల నాగార్జున, జానకి రాములు, సుమన్, పంతులు, గుంటూరు విజయ్, పెద్దబోయిన లింగయ్య, రాగం లింగయ్య, బోడపట్ల మధు, తదితరులు పాల్గొన్నారు




# సాటి మనిషికి సాయం అంటే

## మానవత్వంతో స్పందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

## అమీర్అలీ ఫౌండేషన్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్ :నాగార్జున సాగర్ నియోజక వర్గం :ఫిబ్రవరి:21నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం హాలియా లోని గోడుమడక బజార్ లో నివాసం ఉంటున్నా ఆటో డ్రైవర్ శేఖర్ కి రేండు సంవత్సరాల క్రితం పక్షవాతం రావడంతో పనిచేయలేని స్థితి ఇద్దరు ఆడపిల్లల చదువు ఇంటి కిరాయి తదుపరి ఖర్చుల కోసం భార్య కూలి పని చేస్తూన్నా కుటుంబం పోషణ ఆర్థిక ఇబ్బంది తో గడవడం కష్టతరమైన సందర్భంలో అమీర్అలీ ఫౌండేషన్ సభ్యులు గౌస్ బాబ సూచనమేరకు నిరుపేద కుటుంబానికి చేయూత అనివాట్సాప్ స్టేటస్ పెట్టగానే మానవత్వ దృక్పథంతో స్పందించి చిరు సహాయం అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు అని ఉపాధ్యాయులు షరిఫ్ అన్నారు నిరుపేద కుటుంబాలకు అనారోగ్యంతో బాధపడుతున్న నిస్సహాయులకు చేయూతగా అమీర్అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు అందించి ఆ నిరుపేద కుటుంబాలకు మేమున్నాం అనే భరోసా కల్పిస్తూ అమీర్అలీ ఇలాంటి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ నేటి యువతకి మార్గదర్శకంగా ఉండటం అభినందనీయం అని ఉపాధ్యాయులు ఏడుకొండలు అన్నారు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఈ కుటుంబానికి మీ వంతు సహాయం అందించేందుకు వివిధ స్వచ్ఛంద సంస్థలు మానవతాదృకృతం తో ముందుకు రావాలని బెడుదూరి వెంకట్ రెడ్డి కోరారు మానవసేవే మాధవసేవ అనే నినాదం తో నిరుపేద కుటుంబాలకు చేయూతగా బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు అందించటం అభినందనీయం అని గడ్డం రమణయ్య అన్నారు ఈ కార్యక్రమం లో అమీర్అలీ గౌస్ బాబ అబ్రహర్ తదితరులు పాల్గొన్నారు



# శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286 జయంతి

ప్రజా గొంతుక న్యూస్ జనగాంజనగామ జిల్లా కేంద్రంలో గార్డెన్లో సేవాలాల్ 286 జయంతి సందర్భంగా సభాపతిగా డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులు జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు అలాగే డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ మాకు ఇప్పటివరకు ఏ ప్రభుత్వమైనా బంజారా భవనం నిర్మాణానికి ఎవరు సహకరించటం లేదు కావున మా బంజారా ఓట్లతో గెలిచే ప్రతి నాయకులు మా గురించి ఆలోచన చేయటం లేదు ఇప్పటికైనా మాకు బంజారా భవనం అది తొందరలో నిర్మించాలని ఎమ్మెల్యే సార్ కి కోరటం జరిగింది ఎమ్మెల్యేలు వస్తున్నారు పోతున్నారు కానీ మా బంజారా బాధలు ఎవరు మా బాధ వినటం లేదు కావున మళ్లీ సారి సేవాలాల్ జయంతి వచ్చేసరికి మాకు బంజారా భవనం కావాలని ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా చెప్పటం జరిగింది అలాగే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నా వంతు సహకారం మరియు మీ బంజారా భవనానికి ఎవరితోనైనా అధికారులతో చెప్పి బంజారా భవనానికి భూమి ఇప్పించడానికి నా వంతు కృషి చేస్తానని అలాగే జనగాం జిల్లా టౌన్ లో శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి దాతగా ఇప్పిస్తానని సభా ముఖ్యంగా తెలపడం జరిగింది. ప్రతి తండాలో మంచినీటి సౌకర్యానికి నా వంతు కృషి చేస్తానని సభలో మాట్లాడుకుంటూ బంజారా బిడ్డలు ప్రతి ఒక్కరు మంచి సాయికి రావాలని చెప్పటం జరిగింది ఈ సమావేశానికి కళాకారుల బంధం అలాగే బంజారా కళాకారుడు ఎస్పి నాయక్ సోమల దాదా మరియు రాష్ట్ర నాయకులు కూడా అజ్మీర స్వామి నాయక్ సేవాలాల్ జయంతి స్పెషల్ ఆఫీసర్ రూపరాణి రెండోవాడు మాజీ కౌన్సిలర్ అనిత నాయక్ మరియు జిల్లా వైద్యులు బాలాజీ నాయక్ శంకర్ నాయక్ నాయకులు జిల్లా నాయకులు కొర్ర కాలురామ్ నాయక్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు ధర్మ బిక్షం నాయక్ జనగామ టౌన్ బానోతు రవి నాయక్ మాజీ ఎంపీపీ గోవర్ధన్ నాయక్ మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ నాయక్ మాజీ యు పి టి సి బిక్షపతి నాయక్ వెంకటేష్ నాయక్ సర్పంచులు జై రామ్ నాయక్ వినోద్ నాయక్ బిజెపి మండల నాయకులు రాజు నాయక్ కోటి నాయక్ సేవాలాల్ సేన రమేష్ నాయక్ మండల నాయకులు ఠాకూర్ నాయక్ ప్రదీప్ నాయక్ మహేందర్ నాయక్ జూమ్ లాల్ నాయక్ కొర్ర శంకర్ నాయక్ కిషన్ నాయక్ సిపిఎం నాయకులు హాలియా మరియు విజేందర్ మరియు బంజారా మిత్రులు బంజారా సోదరులు అందరు పాల్గొన్నారు

# బిజెపి అభ్యర్థి ని భారీ మెజారిటీతో గెలిపించాలి..



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంమాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్ మరియు జనగామ అసెంబ్లీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ల ప్రబారి తల్లోజు ఆచారి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో ఉమ్మడి నల్గొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండల అధ్యక్షుడు చిమ్ముల నరేందర్ రెడ్డి తో కలిసి మండల కేంద్రంలో ఉన్నటువంటి రామకృష్ణ హై స్కూల్ ఉపాధ్యాయులను కలిసి ఓటు అభ్యర్థించడం జరిగింది. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ. ఉమ్మడి జిల్లా లలో ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి గెలిపిస్తే మీకోసం పనిచేస్తాడు. అలాగే చట్టసభలలో మీకు జరుగుతున్న అన్యాయాన్ని చట్టసభలలో మీ అందరి గొంతుగా గొంతు వినిపిస్తాడని అని అన్నారు.. అలాగే పది సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీ. మరియు ఇప్పుడు ప్రజాపాలనని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాయులను పట్టించుకోవడంలేదని ఉపాధ్యాయులు గమనించాలి అని అన్నారు. అలాగే ఈ ఎన్నికలు తెలంగాణలో బిజెపి పార్టీ బలపడడానికి ఉపయుక్తంగా మారుతాయి అని అన్నారు. నాయకులు కార్యకర్తలు ఆ దిశ గా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు తల్లోజ్ ఆచారి , రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయరామారావు , సీనియర్ నాయకులు రాజమౌళి , జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ , జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప , మండల అధ్యక్షుడు చిమ్ముల నరేందర్ రెడ్డి,బల్ల శ్రీనివాస్ , బెజాటి సిద్ధులు , లేగా రామ్మోహన్ రెడ్డి , జిల్లా నాయకులు సోమిరెడ్డి , పెండెం నగేష్, దొంతల చంద్రమౌళి , నాయకులు కార్యకర్తలు శ్రీనివాస్ గణేష్ సాయి తేజ , గద్దె రాజు జూకంటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

